ANDHRA JYOTI, Vijayawada. Regd No. 375. ★★★ Telephone : 1313.

చందారేట్లు

	మనీఆర్డర్ ద్వారా	పోస్టుద్వారా
	రూ. న్యా.	రూ. న్యా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 120350

ప్రాసెస్ బ్లాకులు
అలోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయివ్యగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 344 | విజయవాడ, జూన్ 26, 1963 బుధవారం | 6 పేజీలు : : 7 నయాపైసలు

రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికకు జులై 12న పి.సి.సి. సమావేశం

హైదరాబాద్‌లో జరిగిన కార్యవర్గ అత్యవసర సమావేశంలో నిర్ణయించినట్టు ప్రకటన

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నిర్ణయ సమస్యపై అధ్యక్షుని వైఖరికి నిరసనగా అయిదుగురు సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25—

కొత్త ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఎన్నుకొనడానికి జులై 12 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను నే డిక్కడ జరిగిన కార్యవర్గం అత్యవసర సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని తీసికొన్నారు.

ఈ సమావేశానంతరం శ్రీ బ్రహ్మయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అఖిల భారత కాంగ్రెసు నియమావళిలోని 25 వ సూత్రం ప్రకారం జూన్ 30 వ తేదీన తర్వాత జరిగే తొలి సమావేశంలో నాలుగింట మూడు వంతుల మెజారిటీతో ఏటా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను పి. సి. సి. ఎన్నుకొనవచ్చునన్న విషయాన్ని ఒక సభ్యుడు కార్యవర్గం దృష్టికి తీసుకొని వచ్చారన్నారు.

దానిపై జులై 12 వ తేదీన సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిశ్చయించిందని శ్రీ బ్రహ్మయ్య తెలిపారు

అనధికార తీర్మానాలు ఏవైనా వుంటే జులై 10 వ తేదీలోగా వ పాలని సభ్యులను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య కోరారు

ప్రస్తుతం వున్న రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్‌దాదా అవధిలో ఎంతకాలం వుంటారనే విషయానికి సంబంధించి కొత్త రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికయ్యేవరకు అని బ్రహ్మయ్య సమాధానమిచ్చారు

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితా తయారు చేయడానికి అంతకు ముందు జరిగిన సమావేశంలో కార్యవర్గం నియమించిన ఉపసంఘం తన కర్తవ్యాన్ని నిర్వర్తించలేకపోయిందని తాను కార్యవర్గానికి తెలియజేశానని ఆయన తెలియజేశారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం విషయంలో అనుసరించవలసిన విధానాలను గురించి ఆ ఉపసంఘం చర్చించింది కాని పేరుల విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయిందని శ్రీ బ్రహ్మయ్య వివరించారు,

ఈ క్రింది పేర్కొన్న సూత్రాలను గురించి ఉప సంఘ సభ్యులు చర్చించారు:

"జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ పదవికి జిల్లా కాంగ్రెసు కమిటీ ఒకే పేరును ఏకగ్రీవంగా సూచించిన పక్షంలో దాన్ని ఆమోదించాలి. జిల్లా కాంగ్రెసు కమిటి ఏకగ్రీవంగా జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను సమర్పించిన పక్షంలో ఆ జాబితాలోని మొదటి పేరును ఆమోదించాలి.

మాజీ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లలో ఏ పేరైనా సూచించిన పక్షంలో దాన్ని ఆమోదించాలి. అట్టి పేరును సూచించకుండా డాక్టర్ కె ఎల్. రావు, కర్నల్ డి.ఎస్.రాజు వంటి ప్రముఖుల పేర్లను సిఫారసు చేసిన పక్షంలో వాటిని ఆమోదించాలి.

ఉప సంఘం గత సాయంత్రం సమావేశమైనప్పుడు శ్రీ విజయలక్ష్మి రంగారెడ్డి ఒక జాబితా సమర్పించారని శ్రీ బ్రహ్మయ్య చెప్పారు.

అయితే ఆ జాబితాలో పైన పేర్కొన్న సూత్రాలకు అనుగుణంగా లేనందువల్ల దాన్ని మిగిలిన ఇద్దరు సభ్యులూ ఆమోదించలేదని ఆయన వెల్లడించారు

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించవలసిందిగా కార్యవర్గం ఆ ఉపసంఘానికి అధికారమిచ్చింది కాబట్టి ఆ విషయం తిరిగి కార్యవర్గం ముందుకు తీసుకొని రాకూడదని శ్రీ వి. బి రాజు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దాన్ని అధ్యక్షుడు త్రోసిపుచ్చారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను రూపొందించవలసిందిగా కార్యవర్గం వారిని కోరిందని. ఆ విధంగా వారు రూపొందించలేక పోయారు కాబట్టి దాన్ని తిరిగి కార్యవర్గానికి పంపించవలసి వచ్చిందని శ్రీ బ్రహ్మయ్య స్పష్టం చేశారు.

శ్రీ బ్రహ్మయ్య ఆ ప్రకటన చేసిన వెంటనే శ్రీయుతులు వి. బి రాజు, మంతెన సత్యనారాయణ మూర్తిరాజు, కోటగిరి సీతారాము స్వామి, కె జనార్దనరెడ్డి గారలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

ఈ సమావేశానికి మొత్తం 33 మంది సభ్యులలోను 23 మంది హాజరైనారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం విషయంలో ఉపసంఘం మధ్య ఒక అంగీకారం కుదరనందువల్ల, ఈ సమావేశానికి ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ హాజరు కానందువల్ల దీన్ని మరొక కార్యవర్గ సమావేశంలో చర్చించాలని శ్రీ జె వెంగళరావు సూచించారు.

శ్రీ రావిపాటి అంజనేయులు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై కార్యవర్గం ఎట్టి నిర్ణయం తీసుకొనలేదని శ్రీ బ్రహ్మయ్య చెప్పారు.

తాము సమావేశం నుంచి బయటకువచ్చిన తర్వాత కార్యవర్గం ఎట్టి నిర్ణయాలను చేసినప్పటికి వాటిని రద్దుచేయాలని వాకౌట్ చేసిన అయిదుగురు సభ్యులు కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

అల్పవ్యవధి నోటీసుతో ఈ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, నగరంలోవున్న సభ్యులకు మాత్రమే ఈ నోటీసు అందినదనీ, చాలా మంది సభ్యులు నగరంలోలేరనీ, అందువల్ల ఈసమావేశం సక్రమమైనది కాదని వారు పేర్కొన్నారు,

ఈ సమావేశంలో అజెండాను చర్చించలేదనీ, దానికి కారణం గత సమావేశంలో కార్యవర్గం ఏకగ్రీవంగా చేసిన నిర్ణయానికి ఇది విరుద్ధం కావడమేనని వారు సూచించారు

(జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల ఎన్నిక విషయం గత గురువారంనాడు కార్యవర్గం ఒక ఉప సంఘాన్ని నియమించింది)

ఇది అత్యవసర సమావేశం అని

[మిగతా 2 వ పేజీలో]

దేశాన్ని పటిష్ఠం చెయ్యండి
ధీమాగా సవాలును ఎదుర్కొనండి

ప్రపంచ మహిళా మహాసభ

ఇటలీ ప్రతినిధివర్గం వాకౌట్

మాస్కో, జూన్ 25—జపాన్ ప్రతినిధి ఒకరు అమెరికాపై దాడి జరిపినందువల్ల ఇక్కడ జరుగుతున్న ప్రపంచ మహిళా మహాసభ నుంచి విన్న ఇటాలియన్ ప్రతినిధివర్గం వాకౌట్ జరిపింది.

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులు కూడా వున్న ఇటాలియన్ ప్రతినిధివర్గం ఈ చర్చలో ప్రవేశపెట్టిన యుద్ధ చాయలను ప్రవేశపెట్టినందుకు అభ్యంతరం చెప్పినట్టు తెలుస్తున్నది.

ఎ. ఐ. సి. సి.కి 30 మంది ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యుల విజ్ఞప్తి

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రజాస్వామ్య వ్యవస్థగా పనిచేయడం నిలిచిపోయినదని ఫిర్యాదు

సంస్థ నియమావళి ప్రకారం పి. సి. సి. ని రద్దుచేసి, అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని రద్దుచేయాలని, ఎ. ఐ. సి. సి. ని అభ్యర్థిస్తూ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో 30 మంది సభ్యులు ఒక మెమొరాండం పంపారు.

మెమొరాండంపై సంతకాలుపెట్టినవారిలో మాజీ మంత్రులు మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు వున్నారు.

కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలను ప్రజాస్వామిక పద్ధతులపై నిర్వహించడంలేదనీ, దీని ఫలితంగా అనేక జిల్లా కాంగ్రెస్ సంఘాల సమావేశాలు దీర్ఘకాల వ్యవధితో జరుగుతున్నవనీ, అసలు కొన్ని జిల్లా కాంగ్రెస్ సంఘాలు పనిచేయడం లేదనీ, ఈ మెమొరాండంలో పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ సంఘాల వ్యవహారాలపై సక్రమమైన పర్యవేక్షణ లేదనీ, వాటికి ఒక కాంగ్రెస్ సంస్థ నియమావళి ప్రకారం పి. సి. సి. ని అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం మెజారిటీ వర్గం వారు, అక్రమ పద్ధతులు అవలంబించారనీ ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యత్వంలో అధిక భాగం తప్పుడు సభ్యత్వమని కూడా పేర్కొన్నారు.

ఎంత తక్కువగా పేర్కొంటే అంతమంచిదని మెమొరాండంలో వివరించారు.

అవకాశ వాదంతోను ఈ పరిస్థితిని స్వప్రయోజనాలకు వినియోగించుకొనాలనే సంకల్పంతోను వ్యవహరించే కొద్ది మంది వ్యక్తుల చెప్పుచేతలలో నేడు ప్రదేశ్ కాంగ్రెస్ ఉన్నదని పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి అధ్వర్యాన వున్న వర్గం వారు అవలంబిస్తున్న పాక్షిక దృక్పథం మూలంగా నేడు ప్రదేశ్ కాంగ్రెస్ అత్యంత క్లిష్ట పరిస్థితిలో వున్నదని "ఈ పరిస్థితి కొనసాగడానికి అనుమతించితే కాంగ్రెస్ సంస్థను ఈ ప్రదేశ్‌లో సంరక్షించే సన్నాహాన్ని పూర్వదం తడవరి సాధ్యపడదనే భయాందోళనలు వ్యక్తపరచారు.

సంస్థ నియమావళి, సూత్రాలను తిల్లా పింది. కాంగ్రెస్ సభ్యత్వ పుస్తకాలు పంపిణీ చేయడంలో, సభ్యులను చేర్చడంలోను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం మెజారిటీ వర్గం వారు, అక్రమ పద్ధతులు అవలంబించారని ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యత్వంలో అధిక భాగం తప్పుడు సభ్యత్వమని కూడా పేర్కొన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

లోకంతీరు

"ఆ కోటు వేసుకోకు నా, మీ నాన్నగారు ఉద్యోగంలో చేరే ముందు ఇదే వేసుకుని గుమాస్తాగానే మిగిలిపోయాడు."

కమ్యూనిస్టు చైనాతో పాకిస్తాన్ సంబంధాలు

బలపరచుకొనాలని రాజకీయ రంగంలో పలుకుబడిగల వర్గాలు కోరుతున్నవట

తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్ వ్యతిరేక ప్రచారం ప్రబలంగా వున్నట్టు "వాషింగ్టన్ పోస్టు" వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 25—

కమ్యూనిస్టు చైనాతో ప్రస్తుతమున్న సంబంధాలను మరింత సన్నిహితం చేసుకొనాలని పాకిస్తాన్ రాజకీయ వర్గాలలో పలుకుబడిగల కొందరు వ్యక్తులు కోరుతున్నట్టు "వాషింగ్టన్" పోస్టు పత్రిక ద్వారా తెలియవచ్చింది.

వాషింగ్టన్ పోస్టు పత్రిక కరాచీ విలేకరి నాయకులు అంతగా ప్రాధాన్య మివ్వడం లేదని తెలుస్తున్నది.

వెల్‌గ్ఎస్ హారిసన్ పై సమాచారం పంపించాడు.

చైనాతో పాక్ ప్రభుత్వం చేసుకున్న సరిహద్దు ఒడంబడిక ద్వారా కొత్తగా ఏర్పడిన సంబంధాలను విస్తృతం చేసుకునే సమస్య ప్రముఖ వర్గాలలోను, పత్రికలలోను ప్రబల తర్కనీయాంశంగా వున్నట్టు హారిసన్ తెలియజేశారు.

చైనా అనుకూల ప్రచారం

పాకిస్తాన్‌లో చైనా అనుకూల ప్రచారం బాగా సాగుతున్నదని తెలిపారు.

చైనాతో పాకిస్తాన్ నెరపుతున్న వాణిజ్యం పరిమితంగానే వున్నదనీ ఈ వర్గాలు భావిస్తున్నవట.

పాకిస్తాన్ అందరికీ ప్రత్తికి తిరిగి తగు సహాయం చేయగలమని. ఆ విధంగానే టిబెట్‌లోవున్న తమ వైరికదళాలకు సప్లైలు కావాలని కూడా చైనా పాకిస్తాన్‌ను కోరుతున్నదట. అయితే వీటికి బదులుగా పాకిస్తాన్ చైనా నుంచి ఏమి పొందగలుగుతుందో స్పష్టంగా తెలియలేదు చైనా లోగ్గు, నిమెటు తూర్పు పాకిస్తాన్‌కు రవాణా చేయబడుతున్నవి.

పాకిస్తాన్‌లో పాలక వర్గాలు తమ స్థానాన్ని సుస్థిర పరచుకొనడానికి, ఇండియా వ్యతిరేకిస్తూ చైనా అనుకూల ప్రచారాన్ని కొనసాగిస్తున్నవి.

అయితే ఈ ప్రాథమిక దశలో పాక్ వర్గాలు చైనా అనుకూల ప్రచారానికి పెకింగ్ ఎత్తుకున్న వాటాను ఇవ్వగలవనేలోను కేంద్రగలదనే భావం వారి వర్గాలలో వ్యాపించింది

ఇది ఇలావుండగా పాకిస్తాన్‌లోని అన్ని రాజకీయ పక్షాలలోను విద్యావంతులుగా వున్నవారు తటస్థ విధానం వైపు మొగ్గుచూపుతున్నారని ఆ పత్రిక పేర్కొన్నది.

తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్ పట్ల వ్యతిరేకత

తూర్పు పాకిస్తాన్ అంతటా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పట్ల వ్యతిరేకత ప్రబలంగా వున్నది.

పశ్చిమ పాకిస్తాన్‌లోని పూర్వపు సింధు రాష్ట్రంలోను, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రంలోను అయూబ్ పట్ల తీవ్రమైన ఆసంతృప్తి వ్యాపించి వున్నదని తెలుస్తున్నది.

పంజాబ్‌లో పెత్తనానికి వ్యతిరేకంగాను, ప్రత్యేకించి లాహోర్ ప్రాంతంలోని అధిక పెత్తనానికి తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల లోపల అన్ని మైనారిటీ వర్గాలలోను ప్రబల వ్యతిరేక ధోరణి మమవుతున్నది.

తూర్పు పాకిస్తాన్ విడిపోవడమే గత్యంతరమా ?

తూర్పు పాకిస్తాన్‌లో పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం పక్షపాతల స్థానానికి పెట్టబడుతలను ఇతోధికంగా తేటాయించని పక్షంలోను తూర్పు పాకిస్తాన్‌లోని జనసమూహ ద్వారా వసూలు చేయబడుతున్న ఎక్సైజ్ సుంకాలలో ఎక్కువ వాటాను ఇవ్వగలనేలోను కేంద్ర ప్రభుత్వం నుంచి విడిపోవాలని తూర్పు పాకిస్తాన్‌లో అందరు బాహాటంగాను స్వేచ్ఛగాను మాట్లాడుకుంటున్నారు.

సిల్హెట్, బ్రహ్మబారియాలలో సహజ నాయకత్వ ఇతోధిక గాలభించడంతో తూర్పు పాకిస్తాన్ అర్థికంగా తన కాళ్ళపై నిలబడగలదనే భావం అన్ని వర్గాలలో వ్యాపించింది

విజయవాడలో ఘోరమైన అగ్నిప్రమాదం

మంగళవారం మధ్యాహ్నం జరిగిన దుస్సంఘటనలో ఒక వ్యక్తి మృతి: 300 గృహాల పరశురామప్రీతి

దాదాపు 2.50 లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగి వుంటుందని అంచనా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 25—

విజయవాడ బందరు పేటలో నేటి మధ్యాహ్నం 12-15 నిముషాలకు దారుణమైన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు రెండు మూడు వందల గృహాలు పరశురామ ప్రీతి అయినవి.

50 ఏళ్ళ వయస్సుగల ఒక వృద్ధుడు మంటలో పడి దుర్మరణం పాలయ్యాడు. 1800 రూపాయల విలువగల మూడు గేదెలు కూడా ఈ ప్రమాదంలో మరణించాయి.

అయిదు సంవత్సరాలలోపు వయస్సుగల ముగ్గురు పిల్లల జాడ తెలియరావడం లేదట.

ఒక యింటిలో వంటచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొన్నదని తెలుస్తున్నది.

గాలి వీస్తుండడం వల్ల మంటలు స్వల్ప వ్యవధిలోనే పేట వంతటిని చుట్టుముట్టి వేశాయి.

యిప్పు కిక్కిరిసి వుండడం వల్ల వీధులు నిశాలమైనవి కాకపోవడం వల్ల కనీసం పూచికపుల్లనయినా బయటకు తీసికురాలేని దుస్థితి ఏర్పడింది.

కట్టుగుడ్డలతో దాదాపు వేయి మందికి పైగా ప్రజలు నే రైలు కాలువగట్టు మీద దైన్యావస్థలో వున్నారు.

ఈ ప్రమాదంలో దుర్మరణం పాలయిన వ్యక్తి యింటి అవరణలోని రెండువేల రూపాయల ఖరీదు చేసే మూడు గేదెలను మూడు దూడలను అగ్నిబారి నుంచి తప్పించడానికి వెళ్ళి, దురదృష్ట వశాత్తు వాటితోపాటు అయన కూడా మంటలకు ఆహుతి అయిపోయాడు

అయిదు సంవత్సరాలలోపు వయస్సుగల ముగ్గురు పిల్లల జాడ తెలియరావడం లేదని, వారు కూడా మంటలో చిక్కుకొని దుర్మరణంపాలయ్యారేమోనని అంటున్నారు.

ఇళ్ళు వాకిలీ పోయి ఒక వంక స్థానికులు విలపిస్తుంటే ఇదే అదనుగా తీసికొని కొంతమంది ప్రబుద్ధులు సురక్షిత ప్రాంతాలకు చేరవేయబడిన విలువైన సామానులు దొంగిలించారు. రేడియో ఎత్తుకొని పోతున్న ఒక వ్యక్తిని పట్టుకొని వస్తువును స్వాధీనం చేసికొన్నారు.

కుట్టు మిషన్లు స్టెయిన్‌లెస్‌స్టీల్ సామాన్లు, బిందెలు మొదలైనవి చాలా అపహరించబడినవి.

అవకాశం వున్నవారందరూ తమ తమ సామానులను రైలు కాల్వగట్టుపైకి చేరవేసికొన్నారు. అగ్నిమాపకదళం వచ్చింది. పలువురు స్థానికులు మంటలను ఆదుపులో పెట్టడానికి విశేషంగా కృషి చేస్తున్నారు

మునిసిపాలిటీకి చెందిన నీళ్ళ లారీలు కూడా నీటిని జేరవేస్తున్నాయి

మంటలో మూడి పోయిన కోళ్ళు కుక్కలు, పశువులతోను, కొంపా గోడూ నేలమట్టమయి పోయినందుకు శోకిస్తూ చేస్తున్న రోదన ధ్వనులతోను, పేట అంతా భీభత్సంగావుంది. మధ్యాహ్నం మూడు గంటవరకు కూడా పొగలు లేస్తూనే వున్నాయి.

ఒక యింట్లో అందిరూ పనిలోనికి వెళ్ళారు. ఒక ముసలమ్మ మాత్రమే శ్రమపడి సామానులను రోడ్డు మీదకు చేరవేసింది. అయితే అవన్నీ దొంగల పాలయ్యాయి. దానితో ఆమె గోడుగోడున ఏడుస్తూ వచ్చిన పెద్దలందరితోనూ ఈ విషయాన్ని తెలియజేస్తోంది.

నందులు బాగా యిరుకుగా వుండడంవల్ల మంటలు ఉధృతంగా వున్నప్పుడు అగ్నిమాపక దళంవారికి మొదట వాటిని ఆదుపులో పెట్టడానికి సాధ్యం కాలేదు.

రక్షణలేని కాలువ అవతలివైపున వున్న రెండు మూడు ఇళ్ళు కూడా పరశురామ ప్రీతి అయినవి.

మునిసిపల్ చైర్మన్ హామీ

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ ఈ ప్రమాదవార్త తెలియగానే కమిషనర్ శ్రీ నసీర్ అహమ్మద్. హెల్త్ ఆఫీసరు తదితర అధికారులతో ప్రమాదస్థలానికి వచ్చి యింటింటికి తిరిగి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.

చైర్మను శ్రీ ఖుద్దూస్ "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ ఈ దృశ్యం హృదయ విదారకంగా వుందనీ అగ్నిబాధితులకు వెంటనే తగు సహాయాన్ని చేయగలమని చెప్పారు.

స్థానిక కౌన్సిలర్ శ్రీ పసుపులేటి ప్రకాశరావు తదితరులు అగ్ని బాధితులను ఆర్థికంగాను, తదితరంగాను, తగు సహాయాన్ని అందిస్తున్నారు.

విజయవాడలో ఇటీవల జరిగిన పెద్ద అగ్ని ప్రమాదాలలో ఇది ఒకటి. దీనిలో దాదాపు 2.50 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగివుంటుందని భావిస్తున్నారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 25— 27వ తేదీ ఉదయం వరకు వాతావరణ సూచన ఇదీ: కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో, తెలంగాణాలో జల్లులు మొదలుకొని ఒకమాదిరి వర్షం కురవవచ్చు. రాయలసీమలోని అన్ని జిల్లాలో వాతావరణం పొడిగా వుంటుంది.

కొండచరియ తూలి పందమంది మరణం

దక్షిణ కొరియాలో దుస్సంఘటన

సియోల్, జూన్ 25— నేను కోత్ దీవిలో కొండ చరియకూలి హైస్కూల్ విద్యార్థులతో సహా పందమంది సైగా దక్షిణ కొరియన్ వానులు మరణించినట్టు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ ప్రమాదంలో సుమారు 50 మంది మరణించినట్టు ఒక రేడియోవార్త ప్రచురించింది.

"బస్సు ఛార్జీల రేట్ల హెచ్చింపు తప్పదు"

రోడ్డురవాణా సంస్థ అధ్యక్షుని ప్రకటన

ఇంకా ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించలేదని శ్రీ కటారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 25—

ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ నష్టాలనివారణకి 115 లక్షల రూపాయల అదనపు వ్యయం భరించవలసి వున్నందున బస్సు ఛార్జీలు పెంచడం కంటె గత్యంతరంలేదని సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్. డి. కటారి నే డిక్కడ ప్రకటించారు.

శ్రీ కటారి ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

బస్సు ఛార్జీల సవరణ ప్రతిపాదనను ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదనీ, ఈ కొత్త రేట్లు ఎప్పటినుంచి అమలులోనికి రాగలవో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

1963 జూన్ 26 బుధవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ పంచమి
పంచమి: మ॥ 10-46
మఘ: సా॥ 4-00
వర్జ్యం: రా॥ 12-32 నుంచి 2-14వరకు
1963 జూన్ 27 గురువారం
శ్రీశోభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ షష్ఠి
షష్ఠి: మ॥ 11-39
పుబ్బ: సా॥ 5-36
వర్జ్యం: రా॥ 1-28 నుంచి 3-12వరకు

"నుమనో మా త్యోర్గమయ"

ఆంధ్రజ్యోతి

రాష్ట్రపతి పర్యటన

"బ్రిటన్‌లో మీ పర్యటన చాలా జయప్రదంగా జరిగింది" అని లండన్‌లో ఒక భారతీయ పత్రికా రచయిత డాక్టర్ రాధాకృష్ణన్‌ను అభినందించగా "మీ అభిప్రాయం అదే అయితే అది నిజమే అయివుంటుంది." అని ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

నిజమే. రాష్ట్రపతి పర్యటన బ్రిటన్‌లోనేకాదు, యునైటెడ్ స్టేట్స్‌లో సయితం విజయవంతంగానే జరిగింది. ఆ రెండు దేశాలకు ఆయన కొత్త వారు కాదు. తన ఉపన్యాసాల ద్వారా, గ్రంథాల ద్వారా భారతీయ సంస్కృతిలోని విశ్వ జనీనతను చాటిచెప్పిన "సాంస్కృతిక రాయబారి"గా ఆయన అక్కడి రచయితలకు, మేధావులకు, రాజకీయ వేత్తలకు చిరకాలంగా సుపరిచితులు.

ఇప్పుడు భారత రాష్ట్రపతిగా ఆయన జరిపిన మూడు వారాల పర్యటనతో ఆయన మేధావులకే కాక, ప్రజా సామాన్యానికి సయితం సన్నిహితులు కాగలిగారు. అమెరికా, బ్రిటన్‌లలో ఆయన జరిపిన విస్తృత పర్యటనలో ఎక్కడికి వెళ్ళినా విశేష గౌరవ సత్కారాలు పొందారు. అవి ఆయనకు వ్యక్తిగతంగా జరిగిన వైనా, రాష్ట్రపతి హోదాలో జరిగిన వైనా అక్కడి ప్రజలకు భారతదేశంపట్ల, దాని ఆశయాల, ఆదర్శాల పట్ల గల సానుభూతినే తెలుపుతున్నాయి.

డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న స్వదేశానికి తిరిగివాగానే చెప్పినట్టు, ఆర్థిక సహాయం గురించి, ఆయుధ సహాయం గురించి సంప్రతించడానికి ఆయన ఈ పర్యటన చేయలేదు. భారత రాజ్యాంగ ధినేతగా అది ఆయన చేయదగిన పని కాదు. ఆ యా దేశాలలో ఇండియాపట్ల సుహృద్భావ వాతావరణాన్ని కల్పించడమే ఆయన పర్యటన లక్ష్యం. ఈ విషయమై తాను చేయగలిగినదంతా చేసినట్టు డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పడం మహాపురుషులకు సహజమైన వినయశీలాన్నే ప్రకటిస్తున్నది. నిజానికి, సుహృద్భావ సాధనలో ఆయనను మించిన వారు మరొకరు లేరు. విశ్వతోముఖమైన తమ పాండిత్య ప్రతిభ ద్వారా మేధావులను, సౌజన్యం, నిరాడంబరత మొదలైన గుణాల ద్వారా సామాన్యులను సమానంగా మెప్పించగల వ్యక్తిత్వం ఆయనది.

రాష్ట్రపతి ఏ నగరానికి వెళ్ళినా, ఏ సభలో ప్రసంగించినా భారతదేశం కోట్లకొలది తన ప్రజల శ్రేయస్సాధనకు చేస్తున్న మహత్తర కృషిని గురించే వివరించారు. ప్రపంచ శాంతికి, ముఖ్యంగా నిరాయుధీకరణకు, అణ్వస్త్ర నిషేధానికి, సహజీవన విజయానికి చేస్తున్న నిర్విరామ ప్రయత్నాలను గురించే వికసీకరించారు. కలహవాదం, జాతి విద్వేషం ఎక్కడ ఏరూపంలో వున్నా అది ప్రపంచ శాంతికే భంగకరం కాగలదని హెచ్చరించారు. వెనుకబడిన దేశాల అభివృద్ధికి సహాయం చేయవలసిన బాధ్యత పాశ్చాత్య దేశాలపై కలదని నిర్మొగమాటంగా చెప్పారు. No man is an island (ఏ వ్యక్తి తనకు తాను ఏకాకిగా మనలేడు) అని ఆంగ్లకవి జాన్ డాన్ నుడివినట్టు, మానవుడు విశ్వ కుటుంబీకుడని, పనుధైక ప్రభుత్వమే మనధ్యేయం కావాలని ఉద్బోధించారు.

మన అలీన విదేశాంగ విధానంవల్ల నైతేనేమి, గోవా, కాశ్మీర్ మొదలైన వాటిపై మన విధానాల కారణంగా నైతేనేమి మనపట్ల పాశ్చాత్య దేశాలలో కొంత అపోహ, అసహనం ఇటీవల ఏర్పడిన మాట నిజం. అయితే మౌలిక విధానాలలో, దృక్పథాలలో వాటిని, మనలను కలిపి బంధించే ఏకసూత్రం కలదని, అది ప్రజాస్వామ్యం పట్ల, వ్యక్తి స్వేచ్ఛపట్ల, సాంఘిక న్యాయం పట్ల మన గాఢాభినివేశమే ననే విషయాన్ని ఆయన ప్రసంగాలు పాశ్చాత్యులకు రుజువు చేసినవనడంలో సందేహంలేదు. ముఖ్యంగా అమెరికా, బ్రిటన్‌లలో మనపై సుహృద్భావం అత్యంతావశ్యకమైన తరుణంలో ఆయన ఈ పర్యటన జరపడం, అది జయప్రదంగా జరగడం ఎంతైనా హర్షించదగింది.

కాశ్మీర్ వివాదంలో జకర్తా మద్దతుకు అయూబ్ ప్రాకులాట

కరాచీ జూన్ 25—

కాశ్మీర్‌పై ఇండియాతో ఏర్పడిన వివాదంలో పాకిస్తాన్‌కు "గట్టి మద్దతు" నివ్వాలని ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్నోను ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అర్థించినట్టు తెలియవచ్చింది.

పాకిస్తాన్‌లో మూడురోజులపాటు పర్యటన జరిపేందుకు వచ్చిన ఇండోనీసియన్ నాయకుని గౌరవార్థం నిన్న తొలి రోజున జరిగిన విందులో మాట్లాడుతూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఈ విజ్ఞప్తి చేశారు.

వలసపాలనానంతర పశ్చిమ ఇరియన్ విముక్తిని సాధించినందుకు డాక్టర్ సుకర్నోను ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అభినందించారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"మీ జాతి సాధించిన ఈ గణనీయమైన విజయం ఈ ఉప ఖండంలో (ఇండో-పాకిస్తాన్) సాగుతున్న అదేవిధమైన పోరాటంలో మీగట్టి మద్దతు లభించగలదని మేము విశ్వసించడానికి దోహద మిస్తున్నది."

డాక్టర్ సుబాంద్రియో చర్చలు

ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రపంచంలోని ఈ ప్రాంతానికి సంబంధించిన సమస్యల గురించి చర్చలు జరిపినట్టు అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

ఈ ప్రాంతంలో ఇటీవల కలిగిన పరిణామాలపై తత్రయదేశాల మంత్రులు సంభాషణలు జరిపారని వారు అన్నారు.

ఈ ప్రాంతంలో శాంతి పరిరక్షణకు ప్రధానమైన శక్తిగా ఉభయ దేశాల మధ్య సుహృద్భావ పూర్వకమైన సంబంధాలు దృఢతరం కాగలవన్న విశ్వాసాన్ని ఈ త్రయ మంత్రులు వ్యక్తపరిచినట్టు కూడా వారు తెలిపారు.

అన్ని సమస్యలను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకొనవచ్చునన్న విశ్వాసాన్ని కూడా డాక్టర్ సుబాంద్రియో, శ్రీ భుట్టోలు ప్రకటించినట్టు వారు తెలియజేశారు.

ఎ. ఐ. సి. సి. కి మెమొరాండం

[1 వ పేజీ తరువాయి]

ఆ గనాయకుల దృష్టిలో అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుల ప్రతిష్ఠను కించపరచాలనే దురుద్దేశంతో. విందాపూరితమైన ప్రచారాన్ని ఒక పథకం ప్రకారం కొనసాగించి ఢిల్లీలోని "పెద్దల"కు లేఖలు వ్రాస్తున్నారని. అఖిల భారత కాంగ్రెస్ విగ్రహాలను నీరు కార్యక్రమానికి పి సి సి సభ్యులలో ప్రచారం సాగిస్తున్నారని. ఈ విషయంలో తాజా పరిణామంగా పేర్కొనదగినది ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ అధికారిపై సాగిస్తున్న విందాపూరిత ప్రచారమని. ప్రదేశ్ కాంగ్రెస్ విజయవాడ సమావేశం నిర్వహించిన ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ అధికారిని ఎన్నుకోవడంలో విపత్తులైన కారణంగా కాంగ్రెస్ కార్యవర్గం ప్రస్తుత రిటర్నింగ్ అధికారిని నియమించినదని ఆ మెమొరాండంలో వివరించారు.

ఎ ఐ సి సి అదేశాలను ఉల్లంఘించి అనేక సంఘటనలను పోదాహరహరణంగా పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి బందు వాకరు పార్లమెంటు ఉప ఎన్నికలలో పోటీ చేసిన సందర్భంలో పి సి సి. అధ్యక్షులు, పి సి సి. సభ్యులు నుంచి లక్షరూపాయలు వ్యయపరచారని ఈ మెమొరాండంలో తీవ్రమైన ఆరోపణ చేశారు ఇంత పెద్దమొత్తం వ్యయపరచిన విషయం పి.సి.సి. కార్యవర్గానికి తెలియచేయలేదని, దీనిని ఏ విధంగా భర్తీచేసినది తెలపలేదని కూడా వివరించారు.

తిరుపతిలో జరిగిన యువజన కాంగ్రెసు మహాసభకు కూడా పెద్ద మొత్తాలను వ్యయపరచారని, అయితే ఈ విషయం పి సి సి. కార్యవర్గానికి తెలపలేదని ఆరోపించారు.

ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎ ఐ.సి.సి అదేశాలను ఉల్లంఘించి బాధ్యతా రహితంగా వ్యవహరించి పి సి. సి. ప్రతిష్ఠకు భంగకరంగా వ్యవహరించారనేది మన్నన్నదని, పి సి. సి. విరుద్ధ పరచిన పిదప దర్యాప్తు జరిగిన పక్షంలో ఇంకా అనేక ఉదంతాలు బయల్పడగలవని పేర్కొన్నారు ప్రస్తుతం పి సి సి. దివాళా తీసిన పరిస్థితిలో వున్నదని, ఎ. ఐ. సి. సి.కి చెందిన జీప్‌లను విక్రయించడం ద్వారా వచ్చిన సొమ్ముతో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారని. ఈ సొమ్మును ఎ. ఐ. సి. సి.కి వంపవలసినదిగా అనేక పర్యాయాలు లేఖలు వ్రాసినా. వాటిని బాతరు చేయడం లేదని పేర్కొన్నారు.

చైనాకు యాటంబాంబు?

ఈ సంవత్సరాంతంలోగా దాన్ని అది ప్రేల్చవచ్చునని అమెరికా భావిస్తున్నట్టు ప్రకటన

అయినప్పటికి వాషింగ్టన్ ప్రభుత్వం విధానంలో పెద్దమార్పులు రాకపోవచ్చునని హారిమన్ వివరణ

వాషింగ్టన్, జూన్ 25—

కమ్యూనిస్టు చైనా అణుబాంబును ప్రయోగించగల స్థితికి వచ్చి వుండగలదని తాము భావిస్తున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీ ఆవెరల్ హారిమన్ నే డిక్కడ తెలియజేశారు.

లేదా చైనా అణుబాంబును ఈ యేడాది హారిమన్ ప్రస్తావించి, అణ్వస్త్ర పరీక్షలలోగాని, వచ్చే మేడుగాని కనగొనవచ్చునని విషేధంపై ఒడంబడిక కుదరవచ్చునని, కూడా అమెరికా భావిస్తున్నదని ఆయన తద్వారా అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించవచ్చునని తాను ఆశిస్తున్నా నని అన్నారు.

కంపెనీకి శ్రీ హారిమన్ ఇంటర్వ్యూ ఇచ్చిన సందర్భంలో పై విషయాలను తెలియజేశారు

శక్తివంతమైన అణ్వస్త్రాలను చైనా కలిగి వుండడానికి చాలా కాలం పట్టవచ్చునని అన్నారు.

కమ్యూనిస్టు, చైనా అణుబాంబును కలిగి వున్నప్పటికి, అమెరికా విధానాలలో మార్పులు జరుగక పోవచ్చునని తాను భావిస్తున్నానన్నారు.

అయితే. అణ్వస్త్రాలను పొందగోరుతున్న కమ్యూనిస్టు చైనాను తక్కువ అంచనా వేయాలని తాను చెప్పదంలేదని. చైనా అణ్వాయుధాలను కలిగివుంటే అది అమెరికా విధానాలపై అసాధారణమైన ప్రభావాన్ని కలుగజేస్తుందని కొందరు చేస్తున్న వాదనలు సరికావనిమాత్రమే తాను చెప్పదలచానని హారిమన్ అన్నారు.

చైనా విషయమై తర్వాత జరపడానికి తాను అంగీకరించగలనని ఆ దేశంవల్ల అమెరికా ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, లేదా ఇకముందు అనుసరించవలసిన విధానాలనుగురించి ఈ చర్చలు కొనసాగవచ్చునని హారిమన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఒకవేళ చైనాగనుక అణ్వస్త్రాలను కలిగివున్న పక్షంలో అది కొన్ని ప్రాంతాలలో మోసంతో స్వప్రయోజనాలను సాధించుకొనడానికి ప్రయత్నించవచ్చునని, కాని ప్రపంచవ్యాప్తమైన అణుయుద్ధం వల్ల కలిగే పరిణామాలు ఏ విధంగా వుండగలవో చైనాకు కూడా తెలుసును కాబట్టి, అది తనకు తంత్రాలవల్ల దృష్టిని మరలించగా కేంద్రీకరించక పోవచ్చునని ఆయన చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షలను నిషేధించే సమస్యపై చర్చించే నిమిత్తం మూడు అగ్రరాజ్యాల మాస్కోలో జరుపనున్న సమావేశాన్ని చైనా వ్యతిరేకించినట్టు తెలియవచ్చింది.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధానికి చర్యలు

మాస్కోలో జరగనున్న అగ్రరాజ్యత్రయ సమావేశం పరిశీలించగలదని కెనెడీ వెల్లడి

జూన్, జూన్ 25—

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో జరగనున్న చర్చలలో అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందానికి చేయవలసిన కృషిని గురించి పరిశీలించగలరని ప్రెసిడెంట్ కెనెడీ నిన్న ఇక్కడ చెప్పారు.

అరగంటసేపు జరిగిన ఈ పత్రికా గోష్ఠికి అన్ని దేశాలకు చెందిన 30 మంది పైగా పత్రికలవారు హాజరైనారు ఆ గోష్ఠిలో కెనెడీ ఇంకా ఈ క్రింది విషయాలు తెలియజేశారు:

1. అమెరికా, యూనైటెడ్ భారత అవసరాల దృష్ట్యా యూరప్‌లో తనవద్దగల లక్షల మంది సైనికులను అమెరికా వుంచుతుంది!

2 ప్రాంతీయ జర్మన్ సహకార సంధి పట్ల అమెరికాకు ఎట్టి అభ్యంతరం లేదు అయితే "నాటో" కూటమి సమైక్యంగా వుండాలని అమెరికా వాంఛిస్తున్నది.

3. జర్మనీ ఏకీకరణకు సత్వర వసాధ్యం కాదని అభిప్రాయపడడం లేదు కాని, జర్మనీ విభజనను అమెరికా గుర్తించబోదు.

4. నాటో కూటమికి అత్యంత ప్రధానమైన దిశాలను ఉపసంహరించుకోవాలని, ఫ్రాన్సు నిర్ణయించుకొన్నప్పటికీ దాని జోక్యం పశ్చిమ రాజ్యకూటంలో తనకు గల బాధ్యతలను దిగోరి పస్మరించబోదని అమెరికా విశ్వసిస్తున్నది.

బెర్లిన్ గోడపై తూర్పు బెర్లిన్ అధికారులు ఇటీవల తీసుకొన్న నిర్బంధచర్యలకు పరిహారం తెలియజేయడం జరుగుతుంది.

6. బెర్లిన్ రాకపోకల విషయంలో అంతర్జాతీయ నిర్వహణ సంస్థను ఏర్పాటు చేయవలసిన సమస్యపై సోవియెట్ యూనియన్ సముఖంగా సమాధానమివ్వనందువల్ల అది అపరిష్కృతంగానే వున్నది

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై వచ్చే నెలలో మాస్కోలో జరగనున్న చర్చలలో అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధాన్ని గురించి చర్చ జరగగలదని ప్రెసిడెంట్ కెనెడీ చెప్పారు. నాటోకూటం సమష్టి అణ్వస్త్ర దళం ఏర్పాటు భవితవ్యం తర్జనభర్జనలు జరిపేటట్టు కాకపోతే ఇతరులకు అణ్వస్త్రాలను సమకూర్చబోమని ఆయన అన్నారు.

ఈ ఏడాదిలోనే అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒక ఒప్పందం కుదరవలసిన అవసరతను గురించి ఆయన పత్రికావిలేఖరులు 1964, 1965 1966 సంవత్సరాలలో పెక్కు దేశాలు అణ్వస్త్ర రాజ్యాలుగా రూపొందగలవని ఆయన అన్నారు.

ఇది వినాశనానికి దారితీయగలదని తాను భావిస్తున్నానని కెనెడీ ఉద్ఘాటించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ బ్రిటన్ పర్యటన

లిబరల్ గార్డియన్ పత్రిక ప్రశంస

మాంచెస్టర్, జూన్ 25— భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పలు బ్రిటన్‌లో అందరాభిమానాలను పొందగల విధేయులు బహు కొద్దిమంది వుంటారని లిబరల్ గార్డియన్ పత్రిక నిన్న తన సంపాదకీయంలో పేర్కొన్నది.

రాజకీయంగా డాక్టర్ రాధాకృష్ణన్ ప్రముఖులలో పెద్దదైన ఒక ప్రజాస్వామ్య వ్యవస్థకు పౌరాణికత్వం వహిస్తున్నారని ఆ పత్రిక పేర్కొన్నది.

అత్యంత క్లిష్టపరిస్థితులలోకూడా ప్రజాస్వామ్య వ్యవస్థ పనిచేయగలదని రుజువు పరిచుకొనవలసిన బాధ్యత ఆ దేశ ప్రజలపై కలదని లిబరల్ గార్డియన్ పేర్కొన్నది

సాధారణంగా జరిగే రాజ్యాంగేతర అధికార పర్యటనల కంటె ఎలిజబెత్ రాణి ఇండియా పర్యటనకు డాక్టర్ రాధాకృష్ణన్ బ్రిటన్ పర్యటనకు అధిక ప్రాముఖ్యం కలదని ఆ పత్రిక కొనియాడింది.

జాంజిబార్‌కు స్వయం పరిపాలన

ప్రధానిగా షేక్ మహమ్మద్ పదవీ స్వీకారం

జాంజిబార్, జూన్ 25 — బ్రిటిష్ రక్షిత ప్రాంతమైన జాంజిబార్ నిన్న స్వయం పాలనాధికారాన్ని పొందినది.

జాంజిబార్ తొలి ప్రధానిగా షేక్ మహమ్మద్ షాంబే మరి మర్గురు మంత్రుల ప్రమాణ స్వీకరిస్తున్నప్పుడు బ్రిటిష్ సేనలు 21 పాట్ల తుపాకులు ప్రేల్చినవి.

ఆ మంత్రివర్గంలో మొత్తం ఎనిమిదిమంది సభ్యులున్నారు.

తూర్పు ఆఫ్రికన్ సమాఖ్య ఏర్పాటున గురించి కీన్యా, టాంగనీకా ఉగాండల జరపనున్న చర్చలలో పాల్గొనాలని తాము కూడా వాంఛిస్తున్నామని కొత్త ప్రధాని ప్రకటించవలసివుంది

జాంజిబార్, పెంబాలు 1890 నుంచి బ్రిటిష్ రక్షిత ప్రాంతాలుగా వుంటున్నవి ఇక్కడ వున్న మూడు లక్షల మంది జనాభాలో ఎక్కువ మంది ముస్లింలు.

లావోస్ సంక్షోభం:

తటస్థవర్గ స్థావరాలపై పాథెట్ లావో సేనల కొత్త దాడులు

—సౌవన్నఫౌమా వర్గం ప్రకటన

వియన్ టియన్, జూన్ 25—

పాథెట్లో లావో సేనలు గత శనివారం రాత్రి నుంచి తటస్థ వర్గాల స్థావరాలపై కొత్తగా దాడులు జరుపుతున్నట్టు తటస్థ వర్గాల ప్రధాన కార్యాలయం నిన్న ప్రకటించింది.

మాంగ్‌ఫాన్ వద్ద తటస్థవర్గాల ప్రధాన కేంద్రానికి ఆగ్నేయంగాను తటస్థవర్గ విమానాశ్రయానికి వెళ్ళే మార్గంలో ఈశాన్యంగా పాథెట్‌లావో సేనలు వున్నట్టు తటస్థ వర్గాలవారు అంటున్నారు.

మొన్న సాయంకాలం, నిన్న కూడా ఈ ప్రాంతాలలో శతఘ్నుల ప్రేలుడు వినవచ్చినట్టు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలోని భారత, కెనెడియన్ సభ్యులు మాంగ్‌ఫాన్ నుంచి నిన్న రాత్రి వార్తలు పంపారు.

నిన్న ఉదయం పాథెట్‌లావో సేనలు మరోసారి బాంగ్. ఫేథ్ ఈశాన్యంగా అర్ధమైలానికి ఉత్తరంగా పది కిలోమీటర్ల దూరంలో వున్న తటస్థవర్గాల స్థావరాలపై దాడి జరపినట్టు తటస్థ వర్గాలవారు తెలియజేశారు.

దక్షిణ, సెంట్రల్ లావోస్‌లో చిన్న చిన్న సంఘటనలు తరచు జరుగుతున్నట్టు వార్తలు చేరినవని మితవాద పక్షం నాయకుడు జనరల్ పూమీనోసవాన్ అధికారంలో వున్న జాతీయ రక్షణ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది

దక్షిణ లావోస్‌లోని సవన్నఖేట్

[మిగతా 3 వ కాలంలో]

గోదావరి నదిపై బరాజ్ నిర్మాణానికి ప్రజల సహకారం

ప్రభుత్వానికి శ్రీ తోలేటి కనకరాజు హామీ

("ఆంధ్ర జ్యోతి" విలేకరి) రాజమండ్రి, జూన్ 25—

గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద బరాజ్‌ను తక్షణం నిర్మించాలని, దీనివల్ల అదనపు భూమి సాగులోకి తేవడానికి వీలుండడమే గాక, రహదారి సౌకర్యం కూడా ఏర్పడగలదని, దీని నిర్మాణానికి ప్రజల తోడ్పాటు కూడా వుంటుందని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు డాక్టర్ తోలేటి కనకరాజు ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

డాక్టర్ కనకరాజు తమ ప్రకటనలో యింకా యిలా వివరించారు:

"కృష్ణా గోదావరీ నదులకు వంద సంవత్సరాలకు పూర్వం సర్ ఆర్థర్ కాటన్ దొర అనకట్టలు నిర్మించాడు. వంద సంవత్సరాలు అవి నిలబడగలవని ఆయన అంచనా వేశాడు. కృష్ణానది అనకట్ట విషయంలో మాత్రం ఏభై సంవత్సరాలు నిలబడునని అంచనా వేయబడ్డ గన్నవరం ఆక్విడక్ట్ విషయంలో కూడా ఈ విషయం రుజువైంది. గోదావరి అనకట్ట కూడా ఏ సమయంలోనో ఎప్పుడో అలాగే అయినా అవచ్చు. అదుపులేని దయజమైన వరదలు కన్పించే మనం ఈ పరిస్థితిని వెంటనే గుర్తించాలి. కాలాను గుణంగా చెయ్యవలసిన చిన్న చిన్న మరమత్తులు చేసినా అది సరిపోదు. కృష్ణా అనకట్టలాగే దీనిని కూడ కట్టు గట్టు చెయ్యకపోతే దేశానికే తీరని నష్టం వాటిల్ల గలదు.

"ఈ అనకట్ట ద్వారా సర్ ఆర్థర్ కాటన్ దొర ఈ ప్రాంతాన్ని చాలా ఉపయోగంలోకి తెచ్చారు. దేశంలోని ముఖ్య ధాన్య ఉత్పత్తి ప్రదేశాల్లోఒకటి. ఆంధ్రులకే కాక ఇతరులకు కూడా అన్నపూర్ణ అయింది. వ్యవసాయమేకాక పరవల ద్వారా రవాణా సౌకర్యాలు కూడా కలిగిస్తుంది.

"ఇటువంటి అనకట్టకు ప్రమాద పరిస్థితి గండి పడడమే సంభవిస్తే దానిని పునర్నిర్మించుకొని మళ్ళీ ఈ పదకొండు లక్షల ఎకరాల భూమికి నీరు సరఫరా చేయడానికి పట్టే వ్యవధిలో పెద్ద జనమాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది.

"ఏనాడో ఒకనాడు సంభవించే ఈ విపత్తు నుంచి తప్పించుకోవాలి అంటే ఏదో కార్యక్రమం రూపొందించి వెంటనే అమలు జరిపించాలి ఇది గొంతెమ్మ కోరిక కాదు. మూఢమైన సాహసం కాదు. నిజమైన నిఖార్సయిన జాతీయావసరం. ఇంత అత్యవసరమైన నిర్మాణాన్ని మనం అశ్రద్ధ చేస్తే దేశంలోని మన ప్రాంతీయులకు విపత్తు కొని తెచ్చి పెట్టినవారం మౌతాము.

"రెండు లక్షల నది వద్దలో ఉండి సంవత్సరాలనుంచి వరదల చెబ్బకు తట్టుకొని ఎన్నో మోక్షాలు తన్నని అగుల వలసిన అవసరం ఎంతైనాకలదు."

కొత్త అనకట్ట ద్వారా ఇంకా ఎక్కువ నీటిని నిలువచేసి మరి కొంత భూమిని సాగులోకి తెచ్చి మనదేశ సౌభాగ్యాన్ని పెంపు చేయవచ్చు. ఈ అనకట్టు భూమికే కాక నీరు అందుబాటులోలేని దూర ప్రాంతాలకు కూడా రెండవ పంటకి నీరు ఇప్పటికంటె సమర్థత పరపరా చెయ్యగలిగే సంబంధమైన ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. మొదటి పంటకు వరదవల్ల వచ్చిన నష్టం వాటిల్లినా ఒక్కప్పుడు వాటిల్లవచ్చుకాని రెండోపంట మంచి దిగుబడి గ్యారంటీగా ఉంటుంది. అనకట్టను సంవత్సరానికి కొద్ది నెలలు మాత్రమే రహదారిగా ఉపయోగించడం ద్వారా సమాలమ్యే దాన కంటె ఈ బరాజ్ నిర్మాణం వల్ల నాలుగు రెట్లు ఎక్కువ సమాలు చేయవచ్చు అర్థికి పరిస్థితులు చక్కబడిన తర్వాత ఈ నదిమీద ఇంకా నిర్మాణాలు కూడా నిర్మించుకోవచ్చును

"దీని నిర్మాణానికి మొత్తం 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల వ్యవసాయదారులు అన్నగాని, విరాళంగా గాని ఎకరానికి 50 రూపాయల చొప్పున మూడేళ్ళ వంతోషంగా సమర్పించగలరు. ఈ సొమ్ము లాభాల రూపంలో తిరిగి వచ్చేస్తుంది కాబట్టి అందరూ సంతోషంగానే ఇస్తారు.

"ముందు మాపుతో నిర్మించినట్లయితే ఈ ప్రాజెక్టు ద్వారా భావితరాల వారికి చాలా సేవ చేసినవారమౌతాము. ఇది ఒక పాంతీయ ప్రయోజనమేకాక దేశానికి కూడా అనేక విధాల లాభదాయకం.

"స్థానిక ప్రజల దురభిప్రాయము ఆక్షేపణలను రూపుమాపడానికి ప్రభుత్వమువారు శ్వేతపత్రం ద్వారా ఈ ప్రయోజనకరమైన పనిని దేశపురోభివృద్ధి దృష్ట్యా ప్రారంభించవలసి వుంటుంది. గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద బరాజ్ నిర్మించడం ద్వారా ఆ పని సాధ్యమవుతుంది. ఇది ఘోర అన్యాయము.

ఈ క్రింది సంస్థలనుంచి బి. ఎస్. సి. మొదటి తరగతిలో ప్యాసయిన విద్యార్థులు లెక్చరు ఫీజిక్సు వున్న మూడు సంవత్సరముల ఇంజనీరింగు కోర్సులకు అర్హులని వారి నుంచి ప్రవేశములకు దరఖాస్తు ఫారములు వచ్చినవి (1) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి, (2) మద్రాసు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు, (3) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు పి ఎస్. జి. కాలేజి ఆఫ్ టెక్నాలజీ కోయంబత్తూర్. (5) రీజనల్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సూరత్ (6) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్. బెంగళూరు.

ఈ సంస్థలలో కెమిస్ట్రీ లేకపోయినను బి. ఎస్. సి మొదటి తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంజనీరింగు కోర్సులకు అర్హులని ప్రకటించి వున్నారు. పై సంస్థలలో అల్లుండిగా, ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు మాత్రము ఎం. పి. సి. స్థానంలోనుంచి మాత్రమే ఇంజనీరింగునకు, తదితర సివిల్ టెక్నాలజీ శాస్త్రములకు దరఖాస్తులు కోరుటకు కారణము తెలియకున్నది.

కెమిస్ట్రీయే ఇంజనీరింగునకు ముఖ్యమని తోచియేగాక ఎ1 ఎ2 పి విద్యార్థులకు ఇంజనీరింగు మొదటి సంవత్సరంలో కెమిస్ట్రీలో ప్రత్యేక తరగతులుపెట్టి వారి నుంచి కొంతఫీజుకూడ తీసుకొనవచ్చును.

కాన, ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు పై విషయములను ఆలోచించి ఎ1 ఎ2 పి విద్యార్థులకు, ఎం.పి.సి. విద్యార్థులతో సమానంగా ఇంజనీరింగు, మొదలగు తరగతులలో ప్రవేశార్హత కలుగజేయవలసినదిగా కోరుతున్నాను. దరఖాస్తులు పంపుటకు ఆఖరుతేదీ సమీపించుచున్నదనుక ఈ విషయమును అతిత్వరితముగా ఆలోచించి ఉత్తరువులు జారీచేయుదురని భావిస్తున్నాను.

సి హెచ్. పురుషోత్తమశర్మ,
పేరెంట్స్ అసోసియేషన్.
భీమవరం.

దినవాక్యం

విశాఖలో మంచినీటి ఇబ్బంది

పారిశ్రామికంగా దిన దినాభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో మంచినీటి ఇబ్బంది యథాతథంగానే ఉన్నది ముఖ్యంగా సంక్రాంతి, దసరా ఉగాది, వినాయక చవితి శ్రీరామనవమివంటి పండగ రోజులలో మరమత్తులు అనే మిషమీద పీడి కొళాయిలు బంద్ కావడం విశాఖ ప్రజలకు అలవాటే అయితే ఇలా కట్టివేసేముందు ప్రజలకు అరమరం దండోరాద్వారా తెలియజేయవలసిన బాధ్యత పురపాలక సంఘంపై లేదా? ముందుగా తెలియజేసకుండా పర్వ దినాలలో సైతం పీడి కొళాయిలు కట్టివేసి దండగ పరిపాటియైంది. ఇక నూతులలో నీరు తోడుడామంటే కొన్ని ప్రాంతాలలో ఇంకా విశాఖపట్నం చేంతాడు అన్నపేరు సార్థకంగా నిలిచి ఉండుటనే ప్రజల అవస్థ ఊహింతవలసినదే.

ఇక పీడి కొళాయిలలో నీరు తీసికొందామంటే అవి పిళ్ళ బి దెలు మోసేవారి అదీనంలో ఉండి పోట్లాటకు శక్తిలేని మధ్యమ తరగతి వారికి అందుబాటులో లేవు. పైగా విశాఖలో విచిత్రమేమంటే ఒక్కొక్క ప్రాంతంలో ఒకొక్కసారి కొళాయి నీళ్ళు వస్తాయి. అంటే ఏదో ప్రాంతంలో నీటి కొరతవలన ప్రజల జాగరణ తప్పదు.

నగరాలలో మరమత్తులు లేక కొన్ని చోట్ల కొళాయి గొట్టాల నుంచి నీరువృథాగా పోయి కొన్నిచోట్ల పెద్ద చెరువులు ఏర్పడుతుంటే. మరికొన్నిచోట్ల ఎంతసేపటికి నీరు రాక వందలాది బి దెలు కాచుకొని కూర్చుంటాయి, అనుదినం అనుక్షణం నీరి కొళాయిల వద్ద దెబ్బలాటలు, తోపులాటలు చూడవలసినదేగాని వ్రాయనలసిందేమీ లేదు. నేటికైనా స్థానికాధికారులు; ప్రజాప్రతినిధులు తీరుబడి చేసి ప్రజలచే ఎన్నుకోబడిన శాసన సభ్యులు మానవజీవితావసరములలో ప్రధానమైన మంచినీటి సమస్య తీర్చుటకు గట్టి కృషి చేయవలసిన కోరుతున్నాను.

ఆచార్యనూతి నారాయణరావు,
గొల్లపేరి, విశాఖపట్టణం.

ఎ1 ఎ2 పి విద్యార్థుల అగచాట్లు

ఎ1 ఎ2 పి గ్రూపు ప్రకారంగా 1960 జూలై నెలలో ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు

నవంబర్ 8వ తేదీన స్వతంత్ర రాజ్యంగా కీన్యా అవతరణ

లండన్, జూన్ 25—

కీన్యా వచ్చే నవంబర్ 8 వ తేదీన స్వతంత్ర రాజ్యంగా అవతరిస్తుందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ మేరకు కుదిరిన ఒప్పందంపై నిన్న రాత్రి బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాల మంత్రి డంకన్ శాండ్స్, ప్రస్తుతం లండన్‌లో వున్న కీన్యా మంత్రులు సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం వివరాలను నేడు నైరోబీ పార్లమెంట్‌లో ప్రకటిస్తారు. అధికారికంగా ఈ వివరాలను తెలియజేస్తు బ్రిటిష్ ప్రభుత్వం శ్వేతపత్రాన్ని ప్రచురిస్తుంది.

ఇండొనీసియా, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్యం విస్తరణ

కరాచీలో చర్చలు

కరాచీ, జూన్ 25—ఉభయ దేశాలకు ఆసక్తికరమైన అంశాలపై ఇండొనీసియా-పాకిస్తాన్‌లు నిన్న చర్చలు ప్రారంభించినవి.

ప్రెసిడెంట్ సుకర్నోతో కలసి ఇక్కడికి వచ్చిన ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో ఈ రోజున పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టోతో 75 నిమిషాల పాటు చర్చలు జరిపారు.

పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి ఎస్. కె. దెహ్లవీ, కరాచీలోని ఇండొనీసియా రాయబారి కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఇండొనీసియా వాణిజ్య మంత్రి డాక్టర్ సుబార్జో కూడా సుకర్నోతో కలసి యిక్కడికి వచ్చాయ

ఆయన పాకిస్తాన్ వాణిజ్య మంత్రి షహీద్ సమాన్‌తో విడిగా చర్చలు సాగించారు.

తమ ఉభయ దేశాల మధ్యవాణిజ్య విస్తరణకుగల అవకాశాలపై వారు చర్చించారు.

ఎడారి ప్రాంతాన్ని సాగుకు లాయకుగా చేసే ప్రయోగం

సంతృప్తికరంగా వున్నట్టు ఎస్సోస్టాండర్డ్ సంస్థ ప్రకటన

బొంబాయి, జూన్ 25— రాజస్థాన్ ఎడారి ప్రాంతాన్ని సాగుకులాయకు చేయడానికి చేస్తున్న ప్రయోగం సంతృప్తికరంగా వున్నదని అమెరికా అయిల్ కంపెనీ అయిన "ఎస్సోస్టాండర్డ్" సంస్థ నిన్న ఇక్కడ ప్రకటించింది.

ఈ ప్రయోగం త్వరలో మద్రాసు రాష్ట్రంలోని రామేశ్వరంద్వీప సముద్రతీరంలోను పూరి ప్రాంతానికి విస్తరించేయబడుతుందని ఆ ప్రకటన వివరించింది.

రాజస్థాన్‌లో జరుగుతున్న ప్రయోగం గత ఏడాది జోధ్‌పూర్‌లని పరిశోధన సంస్థ, బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్టువారల సహకారంతో ప్రారంభించబడింది.

రాజస్థాన్‌లో ప్రయోగానికి పిలిచి, బికనీర్ ఎన్నిక చేశారు. ఆ ప్రాంతంలోని ఇసుకగుట్టలను తడవనుచేసి గత ఏడాది యూకలిప్టస్, మొదలైన వృక్షాలను నాటారు. అవి బాగా వృద్ధిచెందినట్టు వర్తమానం అందినదని ఎస్సో స్టాండర్డ్‌వారి ప్రకటన వివరించింది.

రాజస్థాన్ ప్రయోగం ఆధారంగా ఈ పరిశోధనను సముద్రతీరాలలో గల ఇసుక ప్రాంతాలకు విస్తరింపచేస్తారు.

ఢిల్లీలో పెద్దగాలివాన

మూడు ఇళ్ళకూలి ముగ్గురు మృతి

న్యూఢిల్లీ, జూన్ 25— నిన్న సాయంత్రము ఇక్కడ జమ్మూకాశ్మీర్ ప్రాంతంలో మూడు ఇళ్ళు కూలిపోయిన ఫలితంగా ఒక స్త్రీ, మరి ఇద్దరు పిల్లలు మరణించారు.

పెద్ద గాలివాన ఫలితంగా ఈ ఇళ్ళు కూలిపోయినవి. ఈ గాలివాన సంభవించి నిమిషాలు పాటు వున్నది. అగ్నిమాపక దళం వారు ఆ ప్రాంతానికి వెళ్ళి గాయపడినవారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా వున్నది.

మద్యపాన నిషేధం

జాతిని పటిష్ఠం చేయడానికి అవసరమని వినోబాజీ ఉద్ఘాటన

కలకత్తా, జూన్ 24— ఆచార్య వినోబా భావే మద్య పానం, పొగత్రాగే అలవాటును తీవ్రంగా వ్యతిరేకిస్తూ, జాతిని పటిష్ఠం చేసుకొనడానికి మద్య నిషేధ చట్టం అవసరమని పార్యమాని అన్నారు.

నిన్న కలకత్తాలో ఒక ప్రార్థనా సమావేశంలో అయన మాట్లాడుతూ, చైనా సల్లముందు అలవాటు నుంచి విముక్తి పొందినదని చెప్పు, మద్యపానానికి అలవాటువడితే భారత దేశం చైనా సవాలును ఎదుర్కొనడం కష్టమని హెచ్చరించారు.

జూన్ 16 వ తేదీన కాకినాడలో జరిగిన అఖిల భారత శిల్ప పారిశ్రామిక సంఘం, ఆంధ్ర బ్రాంచి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. శ్రీ రెడ్డిగారికి ఎడమవైపున వున్న వారు మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య, అఖిల భారత శిల్ప పారిశ్రామిక సంఘాధ్యక్షులు శ్రీ ప్రకాశరావు

అబూ సింబల్ ఆలయాల రక్షణ

లాటరీ ద్వారా నిధిసేకరణకు ఈజిప్టు నిర్ణయం

కయిరో, జూన్ 25— అబూ సింబల్ ఆలయాల రక్షణకు నిధులు సేకరించడానికై వచ్చే డిసెంబర్‌లో అంతర్జాతీయ లాటరీని నిర్వహించనున్నట్టు ఈజిప్టు ప్రభుత్వం మొన్న ప్రకటించింది.

ఈ లాటరీలో 50 లక్షల ఈజిప్టు పౌండులు సేకరించవలగలదని భావించబడుతున్నది. టిక్కెట్టు విలువ రెండు అమెరికా డాలర్లు, ప్రథమ బహుమతి పది లక్షల ఈజిప్షియన్ పౌండులు.

ఈ లాటరీ టిక్కెట్లు ఈజిప్టు ఇతర అరబ్ రాజ్యాలలోను, అమెరికాలో విక్రయిస్తారని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం

చైనాతో దౌత్యసంబంధాల దృష్ట్యా నిలిపివేయాలని సెనేటర్ మోర్సే సూచన

వాషింగ్టన్, జూన్ 25—

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చేయడాన్ని డెమోక్రాటిక్ సెనెటర్ మోర్సే నిన్న తీవ్రంగా విమర్శించారు. చైనాకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు అట్టి సహాయం అవసరమవడానికి ఎట్టి ఆధారాలు లేవని కూడా ఆయన స్పష్టం చేశారు.

సెనేట్‌లో విదేశాంగ సహాయం బిల్లుపై చర్చ సందర్భంలో మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు తన పొరుగు దేశమైన చైనాతో సత్సంబంధాలు కలవని ఆయన అన్నారు.

సెనేటర్ మోర్సే ఇంకా ఇలా అన్నారు:

"అమెరికా నుంచి తగిన ఆర్థిక సహాయం లభించని పక్షంలో తాను చైనాతో చేతులు కలవగలదని పాకిస్తాన్ తరచుగా బెదిరిస్తున్నది. ఆ బెదిరింపుల దృష్ట్యా నా అంతనా ప్రకారం అమెరికా దానికి మూడు మందల కోట్ల డాలర్లు సహాయం చేసిందని నేను అనుకొంటున్నాను

"సైనిక శక్తిని పెంపొందించుకొనడంలో వియత్నాలకు సహాయం చేయడం ద్వారా అమెరికాకు భద్రత చేకూర్చుకొనాలని భావించి రక్షణ శాఖ శక్తిహీనులపై ఆధారపడుతున్నది.

"మనము సహాయం చేయని పక్షంలో టర్కీపై సోవియెట్ యూనియన్ దాడి చేసుందని ఎవరూ చెప్పలేరు. అలాగే రష్యా దాడి చేసిన పక్షంలో మనము అందజేస్తున్న సైనిక సహాయంతో టర్కీ తనను తాను రక్షించుకొనగలదని కూడా ఎవరూ సూచించలేదు.

"పాకిస్తాన్ విషయంలో కూడా ఇదే జరుగుతున్నది పాకిస్తాన్‌కు కొన్ని కోట్ల డాలర్లు సైనిక సహాయం అందజేస్తున్నాము. అయినప్పటికీ చైనా వదిగడ్డమంచి తనపై దాడి జరిగితే పాకిస్తాన్ దాన్ని ఎదుర్కొనే స్థితికి రాలేదు.

"దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ డియామ్ ప్రభుత్వానికి సహాయం చేయడం కూడా రక్షణ శాఖ ఆలోచన దృక్పథంలో లోపంవల్ల జరుగుతున్నదే."

జనుము పరిశ్రమ సహకార సంఘాలు

1962-63 లో 1.15 కోట్లు విలువగల ఉత్పత్తిని కొనుగోలు చేసినట్టు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 25- కేంద్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ పథకాన్ని అనుసరించి 1962-63 లో 1.15 కోట్ల రూపాయల విలువగల నాలుగు లక్షల మణుగుల జనుమును అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేంద్ర పాలిత ప్రాంతమైన త్రిపురలోని జనప పరిశ్రమ సహకార సంఘాలు కొనుగోలు చేసినవి.

అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, త్రిపురలలో జనపనార పరిశ్రమ కింద నుమారు 600 సహకార మార్కెటింగ్ కేంద్రాలు నిర్వహింపబడుతున్నవి.

ప్రభుత్వ పెట్టుబడుల ద్వారాను, పన్నీరు ద్వారా ఈ సంఘాలు పటిష్ఠం చేయబడ్డాయి.

"ధరల స్థిరీకరణ పథకం" కింద రూపొందిన సంవత్సరాలలో జనపనార పరిశ్రమలో ఈ సహకార సంఘాలు ప్రధాన పాత్ర నిర్వహించగలవని భావించబడుతున్నది.

ధరల స్థిరీకరణ పథకాన్ని అనుసరించి ఈ సహకార సంఘాలు 1963-64 లో 17.50 లక్షల మణుగుల జనుమును సేకరించగలవని తెలుస్తున్నది.

జనుము ఉత్పత్తిదారుల శ్రేయస్సు పరిరక్షణకై 1962-63 లో తూర్పు ప్రాంతంలో మణుగుకు 30 రూపాయలు చొప్పున సహకార సంఘాల నుంచి జనుము కొనుగోలుకు, ప్రభుత్వ వాణిజ్య సంస్థకు అనుమతి ఇవ్వబడింది.

ఇటీవల సమావేశమైన జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య 1962-63 లో ధరల స్థిరీకరణ పథకం పురోగతిని సమీక్షిస్తూ, ఈ సంఘం విజయవంతం కావడానికి కొన్ని చర్యలను సిఫార్సు చేసింది.

పహల్‌గామ్‌లో నెహ్రూ విశ్రాంతి

శ్రీనగర్, జూన్ 25—పహల్‌గామ్‌లో విశ్రాంతి తీసికొంటున్న ప్రధాని నెహ్రూ మొన్న ఉర్దూ లోయను సందర్శించారు.

సదర్-ఇ-రియాసత్ కరణ్‌సింగ్ మొన్న ప్రధాని నెహ్రూను కలుసుని ఆయనతో ఒక గంటసేపు గడిపారు. ప్రధాని నెహ్రూతో పాటు పహల్‌గామ్‌లోవున్న శ్రీమతి ఇందిరాగాంధి మొన్న తన కుమారుడితో పహల్ వెళ్ళి హీలింగ్‌ను సందర్శించారు.

శ్రీ నిజలింగప్ప, ఇందిరాగాంధీలకు స్వర్ణతులాభారం

బెంగుళూరు, జూన్ 25— నీజపూర్ జిల్లా ప్రజలు జూలై 2 వ తేదీన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, శ్రీమతి ఇందిరాగాంధీలకు స్వర్ణతులాభారం చేస్తారు.

హోంమంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ స్వర్ణతులాభారానికై ఇంతవరకు 90,860 గ్రాముల బంగారం సేకరించబడినట్టు తెలియజేశారు.

శ్రీ నిజలింగప్ప 164 పౌనులు, శ్రీమతి ఇందిరాగాంధి 115 పౌనుల బరువువున్నారు.

ప్రపంచ పునరావాస నిధికి చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఫెలోషిప్ బహుమతిని డాక్టర్ బి. టి. సహానీ (బొంబాయి)కి అందజేస్తున్న అమెరికన్ రాయబారి గాల్‌బ్రైత్. డాక్టర్ సహానీ జూలై 1 వ తేదీనుంచి మూడేళ్ళపాటు న్యూయార్క్ యూనివర్సిటీలో వైద్య శిక్షణ పొందనున్నారు.

హతీపర్బాత్ శిఖరారోహణ

ఏడుగురు సభ్యులుగల బృందం చే

న్యూఢిల్లీ, జూన్ 25— ఉత్తర గార్వాల్‌లోని 23,950 అడుగుల ఎత్తుగల హతీపర్బాత్ శిఖరాన్ని శ్రీ సోనంగ్యాల్యో నాయకత్వాన ఏడుగురు సభ్యులగల బృందం ఈ నెల ఆరు, ఏడు తేదీలలో విజయవంతగా అధిరోహించిందని తెలుస్తున్నది శ్రీ సోనంగ్యాల్యో లోగడ అనేక పర్వత శిఖరాలను అధిరోహించారు.

దూరంనుంచి ఈ పర్వతశిఖరాన్ని చూసే వారికి, అది ఒక ఏనుగులాగా కన్పిస్తుంది ఆ ఏనుగుకు పెద్ద తొండము, దంతం వున్నట్టుగా వుంటుంది. శిఖరాగ్రం ఎప్పుడూ మంచుతో కప్పబడివుంటుంది. ఈ శిఖరాగ్రం అధిరోహించడానికి ముందు అయిదు, ఆరు మైళ్ళ పొడవుగల మంచుతో కప్పబడిన ప్రాంతంపైగా పయనించాలి.

ఇండియాతో దౌత్య సంబంధాలు

కొలంబో, జూన్ 25— దక్షిణ మీ ఇండియాతో తమ మధ్య దౌత్య సంబంధాలను నెలకొల్పుకొనడానికి సిద్ధమని సిలోన్ నేడిక్కడ ప్రకటించారు.

అస్సాం వరదలలో ముగ్గురి మరణం

అరవైమంది నిరాధారులైనట్టు వార్తలు

పెక్కుచోట్ల రాకపోకలకు అంతరాయాలు

గౌహతి, జూన్ 25—

అస్సాం వరదలలో ఇంతవరకు ముగ్గురు మరణించినట్టు, అరవైమందికిపైగా వరదదెబ్బకు గురియైనట్టు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

నౌగాంగ్ జిల్లాలో జూన్ 21 వ తేదీ కపిలి, బోరఝలి నదుల ప్రవాహంలో ఇద్దరు ముగ్గురు మరణించినట్టు అధికారవర్గాలవారు, కోట్ల కూడా కొట్టుకొని పోయినట్టు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

బోరఝలి, కపిలి, యమున నదుల వరదలవల్ల 16 మండలాలలోని అరవైమంది పైగా ప్రజలు వరద దెబ్బకు గురియైనారు.

వరద దెబ్బకు గురియైన ప్రాంతాలలోని పశులను సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్నారు.

జోర్హాట్ ఉత్తర ప్రాంతంలోని మౌజులి వరద దెబ్బకు గురియైనట్టు అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

మౌజులి వద్ద నీటిమట్టం జూన్ 21 నుంచి పెరుగుతూ, పెక్కు గ్రామాలను ముంచి వేసినది.

జంగ్రిముఖ పొహమర రోడ్డు పై గండ్లుపడినట్టు, జూన్ 22 నుంచి లంకపోకలు రద్దయినట్టు ఇటీవల మౌజులిలో పర్యటించి వచ్చిన నీర్పాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియజేశారు.

బ్రహ్మపుత్రా నీటిమట్టం తగ్గుతున్నట్టు డిబ్రూగర్ నుంచి వచ్చిన వార్త తెలుపుతున్నది.

గౌహతి వద్ద నీటి మట్టం పెరిగింది నిన్న సాయంకాలానికి ప్రమాద స్థాయికి రెండడుగుల వరకు పైన నిలిచి వున్నది.

పుతిమారి, పాగ్లాదియాల వరదనీరు రంజియా-బార్పేట రోడ్డును ముంచెత్తినట్టు ఇక్కడ చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

నిల్పూర్-హైలాకంది రోడ్డు 23 వ మైలు వద్ద మునిగిపోయిందని మోహమ్‌పూర్, నరైన్‌పూర్ ఫెర్రీ సర్వీసు రద్దు చేయబడిందని తెలుస్తున్నది

సాడియా-సైఖోల్ ఫెర్రీ సర్వీసు కూడా జూన్ 21 నుంచి రద్దు చేయబడింది;

మాస్వామి-పెల్లా రోడ్డుపై గండ్లు పడినందువల్ల, దానిపై రాకపోకలు రద్దయినాయి. జూన్ 30 నుంచి ఈ రోడ్డుపై రాకపోకలు పునరుద్ధరింపబడగలవని భావించబడుతున్నది

ఉత్తర సూటియా, నాదూర్ మండలంలోని జమీగోరి, పాన్పూర్, తేజపూర్ మండలంలోని హాలేశ్వర్, బ్యారి, బహగురి, భాయిగర్‌పట్, గోర్రై మారి, బాలిసరాలలోని కొన్ని ప్రాంతాలు వరద దెబ్బకు గురియైనట్టు షిల్లాంగ్‌కు నిన్న రాత్రి చేరిన అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ వరద దెబ్బకు గురియైన ప్రాంతాలలో సహాయానికై అవసరమైన తర్వాలు తీసుకొన బడ్డాయి.

ఈ సమాచారం అందిన వెంటనే రక్షణ డిప్యూటీ కమిషనర్ నదూర్ సర్కిల్‌లో పర్యటన చేశారు.

వరదదెబ్బ తిన్న ప్రాంతాలలో బోట్లు ద్వారా ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్నారు.

వరి విత్తనాలు, అహు వంటి పంటలు దెబ్బతిన్నవి. ఈ ప్రాంతాలలో పర్యటించి వెంటనే సహాయ కార్యక్రమాలు అందజేయ వలసిందిగా సబ్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లకు ఆదేశం యివ్వడం జరిగింది.

బహారి, గేలువ, రేమారి, బిహగురి, కపిలగాన్, చెరగాన్, బిందుకూరి, హాలేశ్వర్, బియాదస్తి, కలాగాన్, గ్రామాలలో పంటలు బాగా దెబ్బతిన్నట్టు, 350 కుటుంబాలు నిరాశ్రయులైనట్టు అడిషనల్ డిప్యూటీ హైకమిషనర్ ప్రకటించారు.

బలిపురవద్ద పంటనష్టం దెబ్బతినినట్టు, చెక్యాపూర్, ఉత్తర లఖిపూర్‌లమధ్య రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగినట్టు అధికారయంత్రంగా తెలియవచ్చింది.

ఢిల్లీలో ఉన్నత స్థాయిని చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 25— కేంద్ర నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ అలగేశన్ అధ్యక్షతన నేడిక్కడ ఉన్నత స్థాయిని జరిగిన సమావేశంలో అస్సాం వరద పరిస్థితిని గురించి చర్చించారు.

నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖకు చెందిన సాంకేతిక నిపుణులు, సీనియర్ అధికారులు, ప్లానింగ్ కమిషన్ సలహాదారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జమ్మూ వార పత్రిక ప్రచురణ నిలిపివేత

న్యూఢిల్లీ, జూన్ 25— జమ్మునుంచి ప్రచురింపబడే "నవాయిధ్యామ్" అనే ఉర్దూ వారపత్రిక ప్రచురణను నిలిపివేస్తూ జమ్మూ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు

ఇటీవల ఆ పత్రికలో ప్రచురితమైన కొన్ని వ్యాసాలు కలతత్వాన్ని రేకెత్తించేవిగా వున్నట్టు అధికారవర్గాలద్వారా తెలిసింది.

మైసూరు కాంగ్రెసు అధ్యక్షుడుగా మహమ్మదాలీ ఎన్నిక

తిరుగుబాటుదారులకు సరియైన జవాబు అని శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

బెంగుళూరు, జూన్ 25 — మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మొన్న ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ మహమ్మద్ అలీ పెద్ద మెజారిటీతో ఎన్నిక కావడం కాంగ్రెసు సంస్థ ఎన్నికల సందర్భంలో మంత్రులపై చేసిన దుష్ప్రచారానికి సరియైన జవాబు అని వ్యాఖ్యానించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో అధికార పక్షం అభ్యర్థి శ్రీ మహమ్మద్ అలీ తిరుగుబాటు దాడుల అభ్యర్థిగా తనతో పోటీచేసిన శ్రీ చెన్నబసప్పను పెద్ద మెజారిటీతో వోడించారు.

ఒకటి, రెండు చోట్ల తప్ప మొత్తం మీద పి. సి. సి. ఎన్నికలు సాఫీగా జరిగినవని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఈ ఎన్నికల సందర్భంలో స్వేచ్ఛగా పంతదార పద్ధతిలను యిచ్చారన్న ఆరోపణను ఆయన గట్టిగా ఖండించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్నిక తీరు వల్ల కూడా ఆయన సంతృప్తి ప్రకటించారు.

ప్రజాస్వామిక ప్రతిపక్షాల సమైక్యం

అవసరమని ఆచార్య కృపలానీ సూచన

అలహాబాద్, జూన్ 25 — పార్లమెంటులో ఏ రాజకీయ పక్షంతోను కలియవలెనని యిప్పట్లో తాను సంకల్పించలేదని. అయితే కనీస కార్యక్రమంపై అన్ని ప్రజాస్వామిక ప్రతిపక్షం మధ్య అంగీకారాన్ని సాధించడానికి తాను కృషిని కొనసాగించగలనని ఆచార్య కృపలానీ నిన్న ఇక్కడ చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక ప్రతిపక్షాలు సమైక్యం కావాలని తాను సూచించినని, దానిని ఆమోదించడంగాని, లేదా ఆ సూచనలో మార్పు తీసుకరావడంగాని ఆ ప్రతిపక్షాలు పని అని అన్నారు.

కనీస కార్యక్రమం వుంటే అభ్యర్థి సోషలిస్టు పార్టీకి చెందినా, జనసంఘానికి చెందినా పరవా లేదన్నారు.

సిద్ధాంతపరమైన విభేదాలు వున్నప్పుడు ప్రతిపక్షాలమధ్య సమైక్యం ఎలా సాధ్యమన్న ప్రశ్నకు కృపలానీ సమాధానమిస్తూ సిద్ధాంత విభేదాలన్న ప్రశ్న లేదన్నారు

దేశంలోను, అంతర్జాతీయ జీవనంలోను కొన్ని సమస్యలను వారు ఎదుర్కొనవలసి వున్నదన్నారు.

ఈ సమస్యలలో చైనా వారి విస్తరణ భూభాగంనుంచి గెంటివేయడం, కొన్ని పరిశ్రమలను జాతీయం చేయడం వంటివి వున్నవని ఆయన చెప్పారు.

ఉపాధ్యాయులకు రాష్ట్రపతి బహుమతులు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, జూన్ 25— విశిష్టమైన కృషి జరిపిన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం యిచ్చే జాతీయ బహుమతులతోపాటు రాష్ట్రపతి బహుమతులను కూడా ప్రదానం చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రపతి ప్రభుత్వం బహుమతి విలువ 250 రూపాయలు వుంటుంది. ఇరవై మేళ్ళపాటు ఉపాధ్యాయ వృత్తిలో అనుభవంగల ముగ్గురు ప్రధానోపాధ్యాయులు, ముగ్గురు సెకండరీ స్కూల్ టీచర్లకు మేటా బహుమతులను ప్రదానం చేస్తారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప జూన్ 24 వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, బెంగుళూరులో సర్క్యులర్ రైల్వేను నిర్మించాలని రైల్వే బోర్డును కోరినట్టు తెలియజేశారు.

సినో - ఇండియన్ సరిహద్దు వివాదం

ఇచ్చిపుచ్చుకొనే వైఖరితో పరిష్కరించుకొనాలని శ్రీ వినోబా భావే సూచన

కలకత్తా, జూన్ 25— భారతీయ అంతర్జాతీయ వివాదాలుగాని, లేక స్థానిక సమస్యలుగాని పరిష్కరించడానికి తన తోత్పాటు లభించగలదని ఆచార్య వినోబా భావే నిన్న ఇక్కడ ప్రార్థన సమావేశంలో ప్రవచిస్తూ తెలిపారు.

సినో-ఇండియన్ సరిహద్దు సంఘర్షణను, ఇండో - పాకిస్తాన్ వివాదాన్ని ఆయన ప్రస్తావించి, ఈ వివాదాలకు సంబంధించిన పక్షం సమావేశకులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్గాన్ని కనుగొనాలని అన్నారు.

నిన్న ఆచార్య వినోబాజీ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లాను కలుసుకున్నారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ జూన్ 23 వ తేదీన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెసు సభ్యులే కమ్యూనిస్టుల అక్రమ ప్రవేశం పట్ల జాగరూకతతో వ్యవహరించాలని హెచ్చరించారు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ఎ. వి. వి. హైస్కూల్, జనగాన్.

హైస్కూలు తరగతులకు ఇంగ్లీషు, లెక్కలు బోధించుటకు అనుభవము కలిగిన B.A., B.Ed ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. గవర్నమెంట్ స్కేలు ప్రకారము జీతము యివ్వబడును. 60 సంవత్సరాలోపు వయస్సుగల రిటైర్ అయినవారును, దరఖాస్తులు 5-7-63 లోగా చేరునట్లు పంపవచ్చును.

సి. హనుమంతరావు, B.A.,B.Ed.,
హెడ్‌మాస్టర్.

టెండరు నోటీసు

నూజివీడు పంచాయతీ

కృష్ణా జిల్లా, నూజివీడు పంచాయతీ ఏరియాలోని రు. 32,810/-ల కిమ్మతుగల 25 రోడ్లు, వగైరా పంచాయతీ పనులకు సరళు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిచే పంచాయతీ ఆఫీసునందు 6-7-1963 వ తేదీ సాయంత్రం 3½ గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. 5% డిపాజిట్ టెండరు పాటుతో చెల్లించి రశీదు జతపర్చవలెను. వివరములు ఆఫీసులో తెలుసుకొనవలెను.

(సం) అకుల కాంతారాయుడు.
ప్రెసిడెంట్ & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
(ఇన్‌ఛార్జి)

వేలం ప్రకటన

బాపట్ల తూర్పు సత్రం తాలూకా ఈ క్రింది షెడ్యూలు దాఖలాభూమిని బాపట్లలో కాలేజి స్థాపన నిమిత్తం బాపట్ల సబ్ కోర్టు వైజు నెం. O.S. 27/63 దావాలో కోర్టు వారు యిచ్చిన రిక్రీ ప్రకారం తే 1-7-63 సాయంత్రం 3 గంటలకు అయిలవరపు గ్రామంలో బహిరంగ వేలంలో తూర్పు సత్రం ట్రస్టీచే విక్రయించబడును. సదరు భూమిని క్రయం పొందదలచినవారు వేలం షరతులను తూర్పు సత్రం ట్రస్టు బోర్డు అధ్యక్షులవారిద్వారా తెలుసుకొనవలయును.

షెడ్యూలు

గుంటూరు డిస్ట్రిక్టు భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులోని అద్దెవల్లి గ్రామంలోని సిరాస్తి వివరం. S. No. 253 యం. 9-28 సెంట్లు యీనాం మాగాణి భూమి.

యడవల్లి సూర్యనారాయణ,
అధ్యక్షులు.
తూర్పు సత్రం ట్రస్టు బోర్డు, బాపట్ల.

కావలెను

చీరాల మునిసిపాలిటీ

చీరాల మునిసిపల్ బాలుర హైస్కూళ్లు, మునిసిపల్ గర్ల్స్ హైస్కూళ్లలో ఈక్రింద నుదహరించిన పోస్టులలో పనిచేయుటకు గాను పూర్తి అర్హతలుగల అభ్యర్థులనుండి 6-7-63 వ తేదీ లోగా దరఖాస్తులు కోరడమైనది. గరల్స్ హైస్కూలులోని పోస్టులకు వంపు దరఖాస్తు నకలు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ గరల్స్ స్కూల్స్, గుంటూరునకు, బాలుర హైస్కూలులోని పోస్టులకు వంపు దరఖాస్తు నకలు జిల్లా విద్యాశాఖాధికారి, బాపట్లకు పంపవలెను.

వ. నెం.	పోస్టు వివరము	సంఖ్య
	బాలుర హైస్కూల్స్.	
1.	లెక్కలు బి. ఇడి.	ఒకటి
2	సైన్సు. బి. ఇడి.	ఒకటి
	మునిసిపల్ గరల్స్ హైస్కూల్	
1.	లెక్కలు, బి. ఇడి.	రెండు
2.	సైన్సు. బి. ఇడి.	ఒకటి

(సం) యు. వి. రామారావు,
మునిసిపల్ ఇంజినీర్ అండ్ కమీషనర్ ఇన్‌ఛార్జి.

చీరాల.

రష్యానుంచి రక్షణ పరికరాల కొనుగోలుఅవకాశాలు

చర్చలకు శ్రీ భూతలింగం నాయకత్వాన త్వరలో భారత ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, జూన్ 24—

ఇండియా సాయుధ దళాలను శక్తివంతం చేసే నిమిత్తం రష్యా నుంచి కొన్ని రకాల పరికరాలను సంపాదించే అవకాశాలను గురించి పరిశీలన జరపడానికి శ్రీ ఎన్. భూతలింగం నాయకత్వానగల సైనిక ప్రతినిధి వర్గం వచ్చే నెలలో మాస్కో సందర్శించగలదని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ కాశ్మీర్‌నుంచి తిరిగి రాగానే ఈ విషయంపై తుది నిర్ణయం జరుగుతుంది.

ఇండియాకు అవసరమైన రక్షణ పరికరాల విషయమై సమగ్రమైన చర్చలను జరిపే నిమిత్తం ఒక ప్రతినిధి వర్గాన్ని పంపించవలసిందిగా, రష్యా ప్రభుత్వం ఇటీవల భారత ప్రభుత్వానికి తెలియజేసింది.

అయితే తాను వస్తుంది చేయగలిగే యుద్ధాలేవో రష్యా వెల్లడించలేదు.

శ్రీ భూతలింగం, శ్రీ టి. టి. కృష్ణమాచారి గార్లు ఇటీవల జరిపిన అమెరికా పర్యటనలో ఇండియా రక్షణ పాటవం పెంపుదలను గురించి విస్తృతమైన అవగాహన జరిగింది, అయితే వాటి వివరాలను ఇంకా రూపొందించలేదు.

వచ్చిన రాయబారులు నుంచి లభించిన అయుధాలను మాస్కో నుంచి భారతదేశానికి భూతలింగం ప్రతినిధివర్గం ప్రయత్నించగలదని తెలుస్తున్నది.

శ్రీ భూతలింగం మాస్కో పర్యటన విజయవంతమైనట్లయితే శ్రీ టి. టి. కృష్ణమాచారికూడా రష్యాను సందర్శించగల అవకాశాలు వున్నాయి.

వచ్చే దశాబ్దాలను ఆధునీకీకరణం చేయడానికి, కొత్తగా సమీకరిస్తున్న ఆయుధాలకు అయుధాలను సమకూర్చడానికి ఇండియా కొన్ని రకాలైన అయుధాలను కొనుగోలు చేయవలసి వుంది.

అంతేకాకుండా కొత్తగా నెలకొల్పుకున్న ఆయుధ ఆర్డినెన్స్ కర్మాగారాలకు అవసరమైన యంత్ర పరికరాలు అధునాతనమైన మీడియం సాంకేతిక విమానాలుకూడా ఇండియాకు కావలసి వున్నాయి

అమెరికా, బ్రిటన్, తదితర కామన్వెల్త్ రాజ్యాలు పదాతి దళాలకు కావలసిన అయుధాలను ఇదివరకే సప్లయి చేశాయి. అమెరికా ప్రెసిడెంట్ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌ల మధ్య నాసాలో జరిగిన ఒప్పందం రీత్యా ఆయుధ పర్వత దళాలకు అవసరమైన పరికరాలలో చాలవరకు అందుతాయి.

భారతీయ సాంకేతిక నిపుణులు రూపొందించిన కొత్తరకం ఆటోమాటిక్ రైఫిల్స్ ప్రస్తుతం విరివిగా ఉత్పత్తి అవుతున్నాయి. ఆటోమాటిక్ అయుధాల ఉత్పత్తికి హెచ్చు ప్రాధాన్యాన్ని యివ్వడం జరిగింది.

టెలెక్స్ సర్వీసు

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 24—బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాల మధ్య ఏర్పాటు చేసిన నేషనల్ టెలెక్స్ సర్వీసుకు కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

వచ్చిన బెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులకు, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు పద్య సందేశాల మార్పిడితో ఈ ప్రారంభోత్సవం జరిగింది.

సందేశాలను త్వరితంగా పంపించడానికి టెలిప్రింటర్ సర్వీసు అత్యంత ప్రయోజనకరమని కేంద్ర మంత్రి అన్నారు.

అభివృద్ధి భవిలోనే అన్ని పెద్ద పట్టణాలను కలపుతూ టెలిప్రింటర్ సర్వీసును ఏర్పాటు చేయగలరని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

ఈ టెలెక్స్ సర్వీసువల్ల చందాదారులు ఆటోమాటిక్ డయల్ పద్ధతి సహాయంతో టెలి ప్రింటర్‌పై ఇతరులకు సందేశాలను పంపించడానికి వీలవుతుంది.

వర్గీకృత ప్రకటన

లారీ పోయింది

ఎ. పి. ఎస్. 277 ఫార్గో లారీని (పబ్లిక్ క్యారియర్) ఈ నెల 23 వ తేదీ రాత్రి సుమారు 12½ గంటలకు విజయవాడ నుండి షేక్ ఖాదిర్ అనే డ్రైవర్ తోలుకొని వెళ్ళి, లారీకి సహాయకుడు 1949 మోడల్ ఫోర్డ్, ఇంజను తలుపులు, ఛాసిస్ నెం. 80352641, ఇంజన్ నెంబర్ 3156946. ఈ గుర్తులుగల లారీ అచూకి తెలిసినవారు ఈ దిగువ అడ్రసుకు తెలియజేసిన తగిన బహుమతి ఇవ్వబడును ఈ లారీకి ఎవ్వరైనా సరుకు ఎగుమతి చేసినా నాకు ఎట్టి జవాబుదారీ లేదని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను. అడ్రసు:

జాస్తి గంగయ్య,
కంట్రాక్టర్, సూర్యారావుపేట,
విజయవాడ-2

మధ్య ప్రాచ్యంలో పెట్రోలు అన్వేషణ

ప్లానింగ్ కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24—మధ్య ప్రాచ్యంలో పెట్రోలు అన్వేషణ జరపాలని కేంద్రగనులు, ఇంధనాల మంత్రిత్వ శాఖ చేసిన ప్రతిపాదనపై తుది నిర్ణయం చేయడానికి ఈ విషయంలో తమకు లభ్యమైన సమాచారం తగినంతగా లేదని ప్లానింగ్ కమిషన్ భావించింది.

విదేశ సహాయంతో ఇండియా తమకు సహజాయువుల సంస్థ మధ్యప్రాచ్యంలో పెట్రోలు అన్వేషణ జరుపవచ్చునని గనులు, ఇంధనాల మంత్రిత్వ శాఖ లోగడ ప్రతిపాదించింది.

ఈ విషయమై తగిన పరిశీలన జరిపిన పిమ్మట మరింతగా సమాచారం లభించిన తర్వాత ఈ సమస్యను పునఃపరిశీలించి ప్లానింగ్ కమిషన్ తుది నిర్ణయం చేయగలదని నిన్న ఇక్కడ వెలువడిన అధికార ప్రకటనద్వారా తెలియపర్చింది.

ఈ విషయంలో వివరమైన పరిశీలన జరపవలసిందని ప్లానింగ్ కమిషన్ కేంద్ర గనులు, ఇంధనాల మంత్రిత్వశాఖను కోరింది.

అంతర్జాతీయ పెండర్ల పద్ధతిపై తమ దేశంలోని కొన్ని ప్రాంతాలలో పెట్రోలు పరిశోధనలు జరుపడానికి అంగీకరించగలమని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇండియాలో విస్తృత మవుతున్న పెట్రోలు శుద్ధి కర్మాగారాలకు అనుకూలమైన రీతిలో ముడినూనెను పొందే నిమిత్తం గనులు, ఇంధనాల మంత్రిత్వ శాఖ సైన్యాన చేసింది.

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి

సుమారు నాలుగు రెట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 24— అత్యవసర పరిస్థితి ఏర్పడిన తర్వాత దేశంలోని ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ఇంచుమించు నాలుగురెట్లు పెరిగిట్టు నేడు ప్రకటించారు.

మన సైన్యానికి కావలసిన ఆటోమాటిక్ అయుధాలు త్వరలోనే తగినంతగా దేశంలో ఉత్పత్తి కాగలవని భావిస్తున్నారు.

కొత్తగా నెలకొల్పబడిన ఆరు ఫ్యాక్టరీలు వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో ఉత్పత్తిని ప్రారంభించే అవకాశమున్నది.

ఇదిగాక ఇప్పుడున్న ఫ్యాక్టరీలు ఆధునిక అయుధాలను మందుగుండు సామానును ఉత్పత్తి చేస్తున్నవి.

ఇండియా సాంకేతిక నిపుణులు రూపొందించిన కొత్త రకం ఆటోమాటిక్ రైఫిల్సు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నారు.

భారీ యంత్రాలయంత్రాల పనిముట్ల ఉత్పత్తి కూడా బాగా పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షపదవి

శ్రీ గొతు లచ్చన్న ఎన్నిక

హైదరాబాద్, జూన్ 24 — రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడుగా శాసన సభ్యుడు శ్రీ గొతు లచ్చన్న ఎన్నికయినట్లు పార్టీ ప్రధాన కార్యాలయంవారు నేడిక్కడ విడుదలచేసిన పత్రికా ప్రకటనద్వారా తెలిసింది.

గత శనివారంనాడు గుంటూరులో జరిగిన రాష్ట్ర పార్టీ సర్వసభ్యమండలి సమావేశంలో శ్రీయుతులు వై. తంగిరాలమోహన్, సి. ఎల్. నరసింహారెడ్డి, రామచంద్రరావు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

శ్రీయుతులు ఐ. ఎల్. ఎన్. శాస్త్రి, పి. రామకృష్ణారెడ్డి సంయుక్త కార్యదర్శులుగాను, పి. వెంకటనారాయణ కోశాధికారిగాను ఎన్నికయ్యారు.

ఆ సమావేశంలో 25 మంది సభ్యులతో ఒక కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జూన్ 24—

ఓపెనింగ్ ...	32.85
క్లోజింగ్ ...	32.99

బొకారో ఫ్యాక్టరీకి అమెరికా సహాయం

గాల్‌బ్రేత్‌తో శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 24—కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఇండియాలోని అమెరికా రాయబారి గాల్‌బ్రేత్‌లు నేడు సమావేశమై బొకారో ఉక్కు కర్మాగారానికి అమెరికా సహాయంచేసే విషయమై చర్చలు జరిపారు.

సుమారు 45 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో ఇండియా ప్రభుత్వ ఇనుము ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. వాంచూ, అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన సైంటిస్టులు కూడా పాల్గొన్నారు.

ఈ సమావేశం వివరాలను గురించి ఎవరు ఏమీ వెల్లడించలేదు. అయితే బొకారో ఉక్కు కర్మాగారానికి ముడి వనరులు ఎంతవరకు అందుబాటులో వుండగలవన్న అంశాన్ని గురించి ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన ఆర్థిక విషయాలను గురించి వారు చర్చించినట్లు విశ్వసించబడుతున్నది.

కావలసినంతగా ముడి వనరును పొందవచ్చునని తాము యిదివరకే ఒక నిర్ధారణకు వచ్చామని, అందువల్ల ఈ విషయంలో తిరిగి సర్వే జరపవలసిన అవసరం లేదని, తాము భావిస్తున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం గాల్‌బ్రేత్‌కు తెలిపారట

ఇప్పటికే ఈ ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో చాలా ఆలస్యమైనదని, ఇకనైనా అమెరికా తన సహాయంపై ఒక నిర్ణయానికి రావాలని ఆయన సూచించినట్టు తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీకి సహాయం చేయగలమని అమెరికా వాగ్దానం చేసే పక్షంలో త్వరితంగా పూర్తి అయ్యేటట్టు తిరిగి సర్వే జరిపించడానికి తాము అంగీకరించవచ్చునన్నారట

పూరీ జగన్నాథ రథోత్సవం

పూరీ జూన్ 26— మొన్న పూరీ జగన్నాథస్వామి రథోత్సవం తిలకించడానికి దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి లక్షలాది మందికిపైగా ప్రజలు ఇక్కడకు వచ్చారు.

రాత్రివరాజు కంసుని సంహరించడానికై బృందావనం నుంచి మధురకు జగన్నాథస్వామి జైత్రయాత్రకు బయలుదేరే సంఘటనను జ్ఞప్తికి తెచ్చే ఈ ఉత్సవం మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమైంది.

సరిగా ఒంటి గంటకు దేవాలయ సింహద్వారంనుంచి మొగ్గురు దేవతలు బలభద్ర, సుభద్ర, జగన్నాథుల రథాల ఊరేగింపు ప్రారంభమైంది.

తెల్లవారు ఝామునుంచి కూడా అసంఖ్యాకంగా ప్రజలు సింహద్వారం వద్ద వేచి వున్నారు.

ఒరిస్సా గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. భోస్లా, ద్వారక పీఠాధిపతి శంకరాచార్య, రాష్ట్రానుంచి అతిథులు కూడా జగన్నాథ రథోత్సవాన్ని తిలకించారు.

ఈ రథాల ఊరేగింపు బయలుదేరడానికి ముందు పూరీ రాజు శ్రీ వీరకిశోర్‌దేవ్ ఈ రథాల ముందుభాగాన్ని బంగారపు చీపుళ్ళతో శుభ్రంచేసి, పరిమళ ద్రవ్యాన్ని చల్లారు. అనంతరం అసంఖ్యాకులైన ప్రజలు అత్యుత్సాహంతో రథాలను లాగారు.

ట్రేడ్‌యూనియన్‌ల చట్టంక్రింద నమోదు

హైదరాబాద్, జూన్ 25 — ది నేషనల్ టెక్స్‌టైల్ వర్కర్స్ యూనియన్ (ఆదోని), ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ (హైదరాబాద్), ఆంధ్రప్రదేశ్ జిల్లాల మునిసిపల్ జిల్లా పరిషత్ వర్కర్స్ యూనియన్ (హైదరాబాద్) మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (అర్మూర్) ది హైదరాబాద్ బైరింగ్ వర్కర్స్ యూనియన్ (హైదరాబాద్) ది ఆంధ్రప్రదేశ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (సికింద్రాబాద్) ది పార్లెన్ బాట్లింగ్ కంపెనీ వర్కర్స్ యూనియన్ (హైదరాబాద్) దిఆజంజాహి కెమికల్ వర్కర్స్‌యూనియన్ (వరంగల్) ఇండియా ట్రేడ్‌యూనియన్‌ల చట్టంక్రింద నమోదయినవి.



బేగంపేటలో శిక్షణ పూర్తిచేసిన ఒక కేడెట్‌కు మొన్న 22 వ తేదీన బాడ్జిని అలంకరిస్తున్న గవర్నర్ శ్రీనగేష్

ఎ. పి. సి. సి. సమావేశం

శ్రీ రామేశ్వరరావు తీర్మానంపై జరిగిన చర్చ వివరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 24—

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం దెబ్బతిన్నదన్న విమర్శ విచ్ఛేతుకమని నిన్న జరిగిన పి. సి. సి. సర్వసభ్య సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

రాజా రామేశ్వరరావు తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రానికి సమర్థవంతమైన సుస్థిర నాయకత్వాన్ని ప్రసాదించారని. ఆయన ప్రభుత్వానికి ప్రజల మద్దతు పూర్తిగా కలదనడానికి ఎట్టి సందేహం లేదని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ఆంధ్ర ప్రజానీకం, ఆదరాభిమానాలను చాలాకాలంగా చూరగొన్నారని. ప్రజలకు వారిపై అత్యంత విశ్వాసం వుందని, అయితే ఒక్కొక్కప్పుడు ఆయన ధృతరాష్ట్రి కౌగిలింతను దూరంగా వుంచుతారని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో శ్రీ సంజీవయ్య వర్యటించినప్పుడు ఆయనకు లభించిన అపూర్వాదరణకు కొంత మందికి ఈర్ష్య కలిగించినదనడం పొరపాటని, ప్రజలు కాంగ్రెస్ అధ్యక్షుడంటే ఎల్లప్పుడూ గౌరవాన్నే చూపుతారని, శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడుగా వర్యటించి వస్తుకూడా ప్రజలు ఆయనకు అపూర్వ స్వాగతమిచ్చారని అర్థిక మంత్రి వివరించారు.

ప్రభుత్వానికి వ్యతిరేకులయిన వారిని అణగద్రొక్కివేస్తున్నారని శ్రీ యు తు బి. వి. రాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ గార్లు చేసిన ఆరోపణలు నిరాధారమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతిన్నదన్న విమర్శలు నిర్హేతుకమైనవని, వీటి మూలంలో నిల్చిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినంత మాత్రాన అది ప్రజాస్వామ్యం అనిపించుకోదని ఆయన చెప్పారు.

ప్రస్తుత మంత్రివర్గంలో ఎక్కువగా రాజులు వున్నారన్న వ్యాఖ్యను గురించి ఆయన మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో రాజులు ఎవరూ లేరా? అని ప్రశ్నించారు

ప్రతి కాంగ్రెస్‌వాదికి సోషలిజం అంటే విశ్వాసం వుండడం సహజమని, అయితే వినాదాలు చేయడంవల్ల సోషలిజాన్ని సాధించలేమని ఆయన చెప్పారు.

నదీ జలాలపై వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ విషయంలో ప్రస్తుత మంత్రివర్గం కృషిని తీర్మానంలో ప్రశంసించాలంటే మంత్రి వర్గం ఏమాత్రం కృషిచేయలేదని అర్థం కాదని ఆయన అన్నారు.

విశాల ప్రాతిపదికపై మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే విషయంలో తన సహచరులను ఎన్నుకొనే బాధ్యత ముఖ్యమంత్రిదేనని ఆయన స్పష్టం చేశారు.

ఆ తర్వాత ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జాదవ్‌పై శ్రీ రావిపాటి అంజనేయులు ప్రతిపాదించిన తీర్మానాలను కార్యవర్గ సభ్యులకు సమర్పించారు.

అంతకు ముందు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మాట్లాడుతూ, పార్టీలో మెజారిటీ వున్నంత మాత్రాన పదవికి స్థిరత్వం వుంటుందనుకోవడం పొరపాటని, ఉత్తర ప్రదేశ్, మైసూరు రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు పార్టీలో మెజారిటీ మద్దతు వున్నప్పటికీ పదవులనుంచి వైదొలగవలసి వచ్చినదని అన్నారు.

శ్రీ రఘురామయ్య ప్రసంగాలు అభ్యంతరకరంగా వున్నట్టయితే నెల్లూరులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తదితరులు చేసిన ప్రసంగాలు కూడా అభ్యంతరకరమైనవేనని ఆయన చెప్పారు.

శ్రీ కె. రాజమల్లు మాట్లాడుతూ, ప్రభుత్వం కర్రంలవల్ల రాష్ట్రంలో వాతావరణం కలుషితమైనదని. రాజులు, మహారాజులు అధికారాలలో వున్నంత వరకు సోషలిస్టు సామాజిక వ్యవస్థ స్థాపన సాధ్యం కాదని అన్నారు.

అనంతరం పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సంస్థను పటిష్ఠవంతం చేయవలసిన అవసరత వున్నదన్నారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్, బి. ఎన్. దాతార్, తులాబందుల అచ్యుతరాయలగార్ల మృతికి పి. సి. సి. తన సంతాపాన్ని తెలియజేసింది.

శ్రీ చవాన్ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 24 — కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు బొంబాయినుంచి ఇక్కడకి తిరిగి వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, సైనికాధికారులు, రక్షణ మంత్రిత్వశాఖ సీనియర్ ఉద్యోగులు స్వాగతం చెప్పారు.

కేంద్ర హోంమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 24— కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు బయలుదేరి నైనీటాల్ వెళ్ళారు.

అంతకుముందు ఆయన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

ఈ నెల 28వ తేదీన శ్రీ శాస్త్రి ఢిల్లీకి తిరిగి వస్తారు.

జర్మనీ ఏకీకరణ అవకాశం

ఇంతలో లేదని కెనెడీ ప్రకటన

బాన్ జూన్ 24 — అమెరికా ప్రెసిడెంట్ కెనెడీ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇంతలో జర్మనీ సమైక్యతకి అవకాశాలు లేవని. అయితే స్వయం నిర్ణయాధికారం వుండాలన్న వాదన దానంతట అదే కార్యరూపం దాల్చగలదని తాను భావిస్తున్నానని అన్నారు.

బెర్లిన్‌కు అమెరికా యిచ్చిన వాగ్దానాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ బెర్లిన్ లో ఇప్పటి పరిస్థితి 1961 వ సంవత్సరం వేసవిలో వున్నంత చెడుగా లేదన్నారు.

వచ్చే నెల మాస్కోలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై జరుగనున్న త్రిపాక్షిక సమావేశంలో అణ్వాయుధాలను తొలగించే విషయం కూడా చర్చించవచ్చునని ఆయన అన్నారు.

జర్మనీకి నష్టం కలిగే విధంగా అమెరికా రష్యాలమధ్య ఎట్టి ఏర్పాట్లయినా జరుగగలవన్న భయం అడెనోవర్‌కు లేదని తాను భావిస్తున్నానని కెనెడీ చెబుతూ అమెరికాకు అలాంటి అభిప్రాయం ఎన్నడూ లేదన్నారు.

నాటో అట్లాంటిక్ సైన్యంనుంచి ఫ్రెంచి నౌకాదళాలను ఉపసంహరించు కొనాలన్న ఫ్రాన్సు నిర్ణయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, యుద్ధం సంభవించే పక్షంలో ఫ్రాన్సు తన కర్తవ్యాన్ని నిర్వర్తి తగలదని ఆశిస్తున్నానన్నారు.

తాను తూర్పు బెర్లిన్ వెళ్ళలేకపోవడం లేదని కెనెడీ పేర్కొంటూ అలా తాను పర్యటించడం వల్ల అక్కడి ప్రజల పరిస్థితి మెరుగుపడ బోదన్నారు.

త్వరలో వాలెంటినా ప్రపంచ పర్యటన సంభవం

మాస్కో, జూన్ 24— ప్రథమ అంతరిక్ష యాత్రికుడు యూరీగగారిన్‌వలె ప్రథమ అంతరిక్ష యాత్రికురాలు వాలెంటినా కూడా త్వరలో ప్రపంచ పర్యటన జరపగలదని వచ్చిన రాయబారి వరిశీలకులు నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ విషయంతో ఇప్పటివరకు ఎట్టి అధికార ప్రకటన జరగలేదు.

కర్నల్ నికోలస్కీతో కలసి కొద్దిరోజులలో ఆమె అంతర్జాతీయ పత్రికా గోష్ఠిలో పాల్గొనవచ్చునని అనుకొంటున్నారు.

సైన్యంలో పనిచేసే ప్రభుత్వోద్యోగులు

జీతాలు, అలవెన్సుల విషయంలో కేంద్రం కల్పించిన సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 24—

ఆర్థికయిక పరిస్థితిలో సైనికోద్యోగాలలో చేరిన ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కొన్ని చర్యలను ప్రకటించింది.

సైన్యంలో చేరిన ప్రభుత్వోద్యోగులు తాము ఇదివరకు పొందే వేతనంలోను, ఇప్పుడు తీసికొంటున్న వేతనంలోను ఏది ఎక్కువగా వుంటే దానిని తీసికొనవచ్చును. అయితే సైనిక నియమావళి రీత్యా అన్ని స్థానిక, కంపెన్సేటరీ అలవెన్సులను క్రమబద్ధం చేస్తారు.

సైనికోద్యోగులకు యిచ్చే ప్రత్యేక అలవెన్సులను కూడా వీరికి చెల్లించవచ్చును ఉద్యోగులు ఏయే వేతనాలను కోరుకొంటున్నదీ సైనికాధికారుల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తారు.

ఎమర్జన్సీ కమిషన్‌లకు సెలెక్టయిన వ్యక్తుల విషయంలో శిక్షణ కేంద్రాలలోని వారికి, శిక్షణకాలంలో వారు ఇదివరకు పౌర ఉద్యోగులుగా వున్నప్పుడు పొందే మూల వేతనం, కరువు భత్యాలు లభిస్తాయి అయితే ఆహారపదార్థాలు మొదలైనవాటికి తలకు 25 రూపాయల చొప్పున తగ్గిస్తారు.

కమిషన్డ్ ఉద్యోగి అయిన తర్వాత అతనికి సైనికోద్యోగులకు యిచ్చే జీతం, అలవెన్సులుగాని, ప్రభుత్వోద్యోగుల కిచ్చే జీతం, అలవెన్సులుగాని ఏది ఎక్కువగా వుంటే అది లభిస్తుంది

జూనియర్ కమాండింగ్ ఆఫీసర్లు పదవులను చేపట్టినవారికికూడా ఇలాంటి సౌకర్యమే వుంటుంది.

సైనికోద్యోగాలలో చేసినవారు అంతకు ముందు ప్రావిడెంట్ ఫండ్‌ను చెల్లిస్తున్నట్టయితే ఇప్పుడుకూడా దానిని కొనసాగించవచ్చును.

పర్మనెంట్ ప్రభుత్వోద్యోగులు సైనికోద్యోగం చేస్తున్న సమయంలో ఇదివరకటి ఉద్యోగం ఏబంధనల క్రింద నెలవును పొందవచ్చును, అయితే ఈ కాలంలో సైనిక నిబంధనల ప్రకారమే వారికి జీతంవస్తుంది.

డాక్టర్ అడెనోవర్‌తో ప్రెసిడెంట్ కెనెడీ చర్చలు

బాన్, జూన్ 24—ప్రెసిడెంట్ కెనెడీ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ శ్రీ అడెనోవర్‌లు నేడిక్కడ రెండు గంటలసేపు అంతరంగికంగా చర్చలు జరిపారు. దుబాసీలు ఎవరూ ఈ చర్చలలో పాల్గొన వందున వివరాలు తెలియరాలేదు.

తిరిగి వారిరువురు జరిపే చర్చలలో నాటో అణ్వస్త్ర దళాన్ని గురించి, యూరోపియన్ సమైక్యాన్ని గురించి ప్రస్తావన జరగగలదని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ డిగోల్ పరిమిత విధానాలకు వ్యతిరేకంగా, విస్తృత అట్లాంటిక్ భాగస్వామ్యంలో జర్మనీ మద్దతును పొందడానికి శ్రీ కెనెడీ కృషి చేయగలరనికూడా భావిస్తున్నారు.

శ్రీ కెనెడీ చాన్సలర్ భవనానికి వెడుతుండగా రోడ్డు కిరువైపులా వేలాది ప్రజలు నిలబడి హర్షధ్వానాలు చేశారు.

అంతర్జాతీయ పరిస్థితిపై అంగీకారం

అంతర్జాతీయ పరిస్థితిపై ప్రెసిడెంట్ కెనెడీ, పశ్చిమ జర్మనీ, ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్‌లు జరిపిన చర్చలలో ఉభయుల మధ్య పూర్తి అంగీకారం కుదిరినదని ఇక్కడొక ప్రకటన వెలువడింది.

యూరోపియన్ ప్రజల మధ్య నిజమైన సమైక్యాన్ని పెంపొందించాలన్న దృష్ట్యా ప్రభుత్వాలు సన్నిహితంగా సహకరించుకొనడానికి ఉభయ దేశాల అధినేతలు అంగీకరించారు

శాంతి స్థాపనకు తీవ్ర కృషి చేస్తున్న దేశాలన్నీ ఒకే విధానాలతో, లక్ష్యంతో కృషి చేయడంలోనే స్వేచ్ఛా ప్రపంచపు ఆధారపడి వున్నదని నాయకులు ఇరువురూ అంగీకరించారు.

స్వేచ్ఛను కాపాడడానికి ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటం ప్రధాన వాకరమన్న సిద్ధాంతంపై వారిరువురి మధ్య పూర్తి అంగీకారం కుదిరింది.

"బలాంతర్గాములు కాకుండా అణ్వస్త్ర నౌకా దళాన్ని ఏర్పాటు చేయవలసిన్న ప్రతిపాదనను అమలుజరపాలని కెనెడీ, అడెనోవర్‌లు భావించారు.

ఇండియా నుంచి హెచ్చుగా చక్కెర కొనుగోలు

అమెరికా, జపాన్‌లు సంసిద్ధతను తెలిపినట్టు కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24—

వచ్చే ఏడాది నుంచి హెచ్చు మొత్తంలో భారత దేశపు చక్కెరను కొనుగోలు చేయడానికి అమెరికా, జపాన్‌లు తమ సంసిద్ధతను ప్రకటించినవని ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ తెలియజేశారు.

అమెరికా, ఫ్రాన్స్, జపాన్‌లలో పర్యటించిన తర్వాత శ్రీ పాటిల్ గత ఆదివారం నాటి రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు

వాషింగ్టన్‌లో ప్రపంచ ఆహార మహాసభలో పాల్గొన్న భారతీయ ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహించారు. అమెరికా ఆహార పదార్థాల సరఫరా సహాయం కార్యక్రమం పి.ఎల్. 480 కు సంబంధించిన విషయాలపై ఆయన ప్రెసిడెంట్ కెనెడీతోను, వ్యవసాయ మంత్రి శ్రీ ఫ్రీమన్‌తోను, తదితర ఉన్నతాధికారులతోను చర్చలు జరిపారు.

పాటిల్‌లోని వ్యవసాయ పరిశోధనాలయాన్ని ఆయన సందర్శించారు. జపాన్‌లో వ్యవసాయ మంత్రి సెయిషి షిగెమ్సాతో పరిపాటి అభివృద్ధికి జపాన్ సహాయాన్ని గురించి చర్చలు జరిపారు.

ఫ్రాన్స్‌లో ధాన్యం దిగుబడి హెచ్చుగా సాధించడానికి ఆణుశక్తిని ఉపయోగిస్తున్నారని, ఇది తన కెతో సంతృప్తిని కలిగించినదని శ్రీ పాటిల్ చెప్పారు. ఆ సద్ధతిని పూర్తిగా పరిశీలించే నిమిత్తం త్వరలో ఒక బృందాన్ని ఫ్రాన్స్ పంపడానికి తాము ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలియజేశారు.

ఇండియా జపాన్‌కు అరటిపండ్లను ఎగుమతిచేసి, కొన్ని ఎరువులను దిగుమతి చేసుకొంటుందని ఆయన అన్నారు.

వచ్చే కొలది సంవత్సరాలలో ఇండియాకు 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సమకూర్చడానికి అవసరమైన సహాయం చేయడానికి, అమెరికా ప్రభుత్వం అంగీకరించినదని ఆయన చెప్పారు. అంటే ఏడాదికి అయిదు లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అమెరికా సప్లయి చేయగలదని ఆయన వివరించారు.

1964 జూన్ 30 వ తేదీతో ముగియనున్న పి. ఎల్. 480 ఒప్పందంక్రింద ఇంకా ఎగుమతి చేయవలసివున్న గోధుమ సప్లయిలను గురించి కూడా తాను చర్చలు జరిపానని ఆయన తెలియజేశారు.

కొత్త పి. ఎల్. 480 ఒప్పందం కోసం తాను ముందుగానే కొన్ని ఏర్పాట్లను చేశానని, మొత్తమీద తన అమెరికా పర్యటన విజయవంతమైనదని. మన కోరికలన్నీ నెరవేర్చడానికి అమెరికా సంసిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

ఇండియా వీలయినంత త్వరలో ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలని అమెరికా ఆశిస్తున్నదని, ప్రస్తుతం వున్న వ్యవసాయ సహాయ కార్యక్రమాలక్రింద హెచ్చుసాంకేతిక సహాయం చేయడానికి అది సంకల్పించినదని కూడా ఆయన పేర

తణుకు నాస్తవ్యులు కీర్తిశేషులు వంగల దీక్షితులుగారి కుమారుడు శ్రీ వంగల రామకృష్ణారావు. ఇటీవల రసాయన శాస్త్రంలో ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం పశ్చిమ జర్మనీ వెళ్ళారు

చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి సబ్సిడీలు

బందరులో లఘుపరిశ్రమల మంత్రి వెల్లడి

కవర్లు ఉత్పత్తిచేసే యంత్రానికి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూన్ 25— విద్యుచ్ఛక్తి రేట్ల పెరుగుదలవల్ల చిన్నతరహా పరిశ్రమలు దెబ్బతినడం సంభవమేనని, చిన్నతరహా పరిశ్రమల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయలు సబ్సిడీ క్రింద యివ్వనిశ్చయించిందని ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఇక్కడ ఒక సభలో వెల్లడించారు.

ఆటోమేటిక్ కవర్లు తయారు చేసే యంత్రానికి మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య నిన్న ఇక్కడ మీట నొక్కి ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర నదేశ్‌లోనే ప్రప్రథమంగా ఇక్కడ స్థానిక రంగా స్టేషనరీ ప్రొడ్యూసర్స్ కంపెనీ వారు నెలకొల్పిన ఈ యంత్రం విలువ సుమారు లక్ష రూపాయలుంటుంది. దీనిలో వివిధములైన "లేఖా కవర్లు" రోజుకు లక్ష వరకు తయారు కాగలవు.

తయారైన కవర్లను రాష్ట్రంలోను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తారు ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు శ్రీ కాశీనాథుని పూర్ణచంద్రుడు అధ్యక్షత వహించారు.

రంగా స్టేషనరీ ప్రొడ్యూసర్స్ కంపెనీ అధినేత శ్రీ వడ్డి రంగారావు మంత్రికి స్వాగత వచనం పలికి, సమర్పించారు.

ఈ యంత్రానికి ఇంజనీరుగా వ్యవహరిస్తున్న శ్రీ రాజు అనే ఒక సామాన్యుని నభికులకు పరిచయంచేసి, నూతన వస్త్రాలతో సత్కరించారు.

మంత్రితో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ కె సుబ్రహ్మణ్యం కూడా వేదిక నలంకరించారు.

మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర స్థాయిలో కవర్ల ఉత్పత్తిని లక్షల సంఖ్యగా చేసే యంత్రాన్ని ఆంధ్రలోనే ప్రప్రథమంగా బందరులో రంగా స్టేషనరీ ప్రొడ్యూసర్స్ కంపెనీ స్థాపించినందుకు కంపెనీ అధినేత శ్రీ రంగ రావును, బందరు పట్టణాన్ని అభినందించారు. అయితే జిల్లాకు ముఖ్య పట్టణమైన బందరు రాష్ట్ర స్థాయిలో పారిశ్రామికంగా వెనకబడి వున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు

అన్ని జిల్లాల ముఖ్యపట్టణాలలో పారిశ్రామిక వాటికలు భారీ ఎత్తున నెలకొల్పాలని మూడవ ప్రణాళికలో అవకాశం కల్పించామని, ఆత్యయిక పరిస్థితి ఆందుకు అంతరాయం కల్పించినా, కేటాయింపన సొమ్ము వాటికి ఖర్చుపెట్టక తప్పదని మంత్రి వివరించారు

ఆంధ్రులంటే కాదీ పట్టుకొనేవారని రాష్ట్రేతరులలో ఒక భావన వున్నదని, దానికి కర్మాలనకు పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ తదితర రంగాలలో సాధించవలసిన ప్రగతి చాలా వున్నదని అందుకు ప్రతి వారు ముందుకు వచ్చి ప్రభుత్వ సహాయంతో అభ్యుదయాన్ని సాధించాలని ఆయన ఉద్బోధించారు.

భారీ పరిశ్రమలకే కాక చిన్న తరహా పరిశ్రమలకు కూడా ప్రభుత్వం తోడ్పడుతుందని. కేవలం పారిశ్రామిక వాటికలలోనే సత్యంగా చేరవలసిన పని లేదని, ఎవరి యిళ్లలో వారు పరిశ్రమలను స్థాపించుకొన్నా ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుందని శ్రీ లక్ష్మీనరసయ్య వక్కాణించారు.

మంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇలాటి అవకాశాలను పొందకపోవడం లోపమేయనుని, అప్పులకోసం ప్రభుత్వానికి అనేక దరఖాస్తులు వస్తున్నాయనీ, ప్రభుత్వం తప్పక అప్పు లిచ్చి ప్రోత్సహిస్తుందనీ, అయితే ఆ అప్పులను సక్రమమైన, నిర్దిష్టమైన విధానంలో వినియోగించుకోవాలని అన్నారు

విద్యుచ్ఛక్తి వాడకం రేట్ల పెరుగుదలలను ప్రస్తావించి, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడినందువల్ల అందువల్ల భారీ పరిశ్రమల నుంచి కుటీర పరిశ్రమల వరకు అంతరాయం ఏర్పడినమాట వాస్తవమేనని. రేట్లు పెంపుదల విషయంలో చిన్న తరహా పరిశ్రమలు దెబ్బతినడం సంభవమేనని శ్రీ లక్ష్మీ నరసయ్య చెప్పారు.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలు ప్రోత్సాహానికి 25 లక్షల రూపాయలు సబ్సిడీ కింద యివ్వడానికి నిశ్చయించిందని ఆయన వెల్లడించారు

సామాన్యులకు జీవనానికి ఆత్మశాంతి వృద్ధికి పరిశ్రమలు నెలకొల్పడం, ఉత్పత్తి పెంచడం అవసరమని. తద్వారా దేశ సౌభాగ్యం వెల్లి విరియగలదని మంత్రి విజ్ఞప్తి చేశారు.

సభానంతరం రంగా స్టేషనరీ ప్రొడ్యూసర్స్ కంపెనీ అధినేత శ్రీ వడ్డి రంగారావు విందు ఏర్పాటు చేశారు.

అధ్యక్షులు) శ్రీ ఎస్ అదెయ్యరెడ్డి (గ్రామముఖులు) శ్రీ ఎస్. పీరయ్యరెడ్డిగార్లు వారి సిబ్బందితోనహా పై కార్యక్రమాన్ని జయప్రదం గావించారు వారు తాకనంగ్రామంలో ఇంటింటా తిరిగి పారిశుద్ధ్యము పై ప్రచారం జేసి ఆరోగ్య సూత్రములను గురించి ప్రజలకు జెప్పారు.

ఆగనంపూడిలో ఆరోగ్యకేంద్రం

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

విశాఖపట్నం, జూన్ 25—ఇక్కడకు సుమారు పది మైళ్ళ దూరంలో నున్న ఆగనంపూడి గ్రామంలో లంకపాలెం పంచాయతీ సమితిచే నెలకొల్పబడిన సమితి పాఠశాల ఆరోగ్య కేంద్రానికి ఈ నెల 15 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ప్రణాళికలు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రాజా సాగి సీతారామరాజు (విశాఖ జిల్లా పరిషత్తు చైర్మన్, సభాధ్యక్షత వహించారు ఆగనంపూడి పంచాయతీ తరపున ఉపాధ్యక్షులు శ్రీ మామిడి అప్పల నాయుడు, లంకలపాలెం పంచాయతీ సమితి తరపున అధ్యక్షులు శ్రీ కొయ్య అప్పలరాజు. పంచాయతీ ఆధ్యక్షులు తరపున శ్రీ ఆరిక రేవుల పీరభద్రరావు (లేమతి పంచాయతీ అధ్యక్షులు) యువజన సంఘాల తరపున శ్రీ యెలిశెట్టి రామన్నదొర (సమితి రెండవ స్థాయీ సంఘం సభ్యులు) మహిళా మండలి సభ్యురాండ్ర తరపున శ్రీమతి బొండాడ రామాంజమ్మ (సమితి శ్రీ సభ్యురాలు) మంత్రికి సన్మాన పత్రాలు సమర్పించారు. శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు గారు (కోటవురట్ల పంచాయతీ సమితి అధ్యక్షులు, విశాఖ జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్) శ్రీ పి సోమయాజులు (వకీలు విశాఖపట్నం. బ్లాకు అవసరాల గురించి మంత్రికి మనవిచేశారు సన్మాన పత్రాలకు, ఉపన్యాసాలకు తగు రీతిగా మంత్రిగారు సమాధానమిస్తూ లంకలపాలెం పంచాయతీ సమితి అన్ని అభివృద్ధి కార్యక్రమాలలోను చైతన్యం కలిగి పుత్సాహంతో కృషి సల్పుతున్నందుకు సంతోషం వెలిబుచ్చారు సమితి ఉపాధ్యక్షులు, కాశాం పంచాయతీ అధ్యక్షులు శ్రీ వయిల సన్యాసినాయుడుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ప్రారంభోత్సవానికి శ్రీ కె బి విద్యాసాగర్ (జిల్లా కలెక్టర్) జిల్లా వైద్య ఆరోగ్య, పంచాయతీ శాఖాధికారులు విశాఖ జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి జగన్నాథరావు సెక్రటరీ శ్రీ అబ్దుల్ బేగ్ శ్రీ సాలాపు చిన అప్పల నాయుడు యం. ఎల్ ఎ. (పబ్బరం పంచాయతీ సమితి అధ్యక్షులు) శ్రీ యువకృష్ణ సత్యనారాయణ ఎం. ఎల్. ఎ (కె కోటపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు) ఇతర ఇతర అధికార, అనధికార ప్రముఖులు సుమారు రెండువేల మంది సమితి ప్రాంత ప్రజలు మంగళ్యాండు వాద్యాలతో కుంకుమ కర్పూర హారతులతో పూలమాలాకృతులను గావించి స్వాగతమిచ్చారు వందితులు వేదపారాయణతో మంత్రి కొబ్బరికాయకొట్టి ప్రారంభోత్సవం జరిపారు

నాటి సభయం శ్రీ సాలాపు చిన అప్పల నాయుడు ఆరోగ్య కేంద్ర ఆవరణలో పతాకావిష్కరణ చేశారు. మధ్యాహ్నం సుమారు వెయ్యి మందికి, సమితి అధ్యక్షులు శ్రీ కొయ్యా అప్పలరాజు బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ జి వీర బహ్మాచారిగార్ల ఆధ్వర్యంలో అన్న సంతర్పణ సమితి సభ్యులచే చేయబడినది. రాత్రికి అవకాశాల్లో విజయలక్ష్మి నృత్యమంటలి వారిచే "పాండవ ఉద్యోగ విజయములు" అను నాటకము ప్రదర్శింపబడినది.

వాల్తేరులో వైజ్ఞానిక పోటీలు

వాల్తేరు, జూన్ 24— ఇటీవల వాల్తేరు అప్‌లాండ్స్‌లో శ్రీ కనకమహాలక్ష్మి మహోత్సవం సందర్భంలో జరిగిన నాటక, నాటకాల పోటీలలో ఉత్తమ నాటకంగా స్థానిక శ్రీ జ్యోతి నాట్యమండలివారి "చైర్మన్", ఉత్తమ నాటికగా ఓ. కె. పబ్లిక్షన్స్ వారి "అడది" ఎన్నికయి రజత పతకాలను గెలుచుకొన్నాయి.

"అడది" నాటికను శ్రీ యాకులు వక్కా రామకృష్ణ కోనప్పారావు కె వెంకటరమణ గారలు స్వీయాంశంగా, శ్రీ యాకులు కె అప్పారావు బొట్ల అప్పారావు కారుగొంగు వెంకటరమణ, కె రాంబాబు తోనగిసన్యాసి రాయణ గారలు నటించి చక్కటి "టచ్ వర్క్"తో వీక్షకుల మన్ననలు పొందారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జూన్ 25— చీఫ్ ఎన్జీ శ్రీ చామర్తి సత్యనారాయణను కృష్ణా కలెక్టర్ ఆఫీసర్ శ్రీ ఎ కృష్ణస్వామి అయ్యంగార్‌కు 20 రోజులు సెలవు మంజూరు మించారు.

శ్రీ ఎస్. ఎ. కరీంను సెంట్రల్ స్టోర్స్ శ్రీ టి త్రియ బకరుకు ఆరవారాలు సెలవు మంజూరు చేశారు.

ముఖ్యమంత్రి ప్రైవేట్ సెక్రటరీ శ్రీ బి. ఎల్. నరసింహులుకు నెల సెలవు మంజూరు చేశారు.

శ్రీ కె. ఎస్. శ్రీనివాసన్‌ను ఖమ్మం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమించారు

శ్రీ పి. లక్ష్మీనరసింహంను హైదరాబాద్ (సిటీ రేంజ్)లో అవినీతి నిరోధక శాఖ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు

శ్రీ కల్కూర్ప్రసాద్‌ను అవినీతి నిరోధక శాఖ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా హైదరాబాద్ రేంజ్‌లో నియమించారు.

శ్రీ ఎం. మునిస్వామి నాయుడును అవినీతి నిరోధక శాఖ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా కరవలో నియమించారు

శ్రీ టి లక్ష్మారెడ్డి (డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్)కి జూలై అయిదవ తేదీ నుంచి 25 రోజులు సెలవు మంజూరు చేశారు

శ్రీ హెచ్ సాంబమూర్తిని ఆహార, వ్యవసాయ శాఖలో జాయింట్ సెక్రటరీగా నియమించారు

శ్రీ ఎం భూకరాజారావును విద్యాశాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియమించారు.

శ్రీ జి. ఎ. అహమ్మద్‌ను ప్రణాళిక పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియమించారు

శ్రీ బి పర్వతాలరావును సెలవు నుంచి వచ్చాక తిరిగి ఖమ్మంలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమించారు.

కడపలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వి. వెంకటరమణశాస్త్రిను జూన్ 27 వ తేదీనుంచి 20 రోజులు సెలవు మంజూరు చేశారు. శ్రీ వి వెంకటరమణ గుప్తను సెలవు నుంచి వచ్చాక జిల్లా సెషన్స్ జడ్జిగా అదిలాబాద్‌లో నియమించారు

శ్రీ ఎం. శ్రీరామమూర్తిని విశాఖపట్నంలోని బోర్స్టల్ స్కూల్ సూపరింటెండెంట్‌గా నియమించారు.

హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం

వాకాడులో ఈ నెలాఖరు నుంచి రజతోత్సవాలు ప్రారంభం

నెల్లూరు, జూన్ 25— గూడూరు తాలూకా వాకాడు హరిజన విద్యార్థి శిద్ధా కర సమగ్రజతోత్సవాలు వాకాడులో ఈ నెల 30వ తేదీన, జూలై 1 2 తేదీలలోను జరుగనున్నాయి. ఈ రజతోత్సవాలకు ఈ నెల 30వ తేదీన మంత్రి శ్రీ ఎ. సి సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు ఈ క్రింద ప్రముఖ నాయకులు, మంత్రులు ఉపన్యసిస్తారు. శ్రీయుతులు ఎం ఆర్. అప్పారావు, బి వి. గురుమూర్తి, బి వి. సుబ్బారెడ్డి (స్పీకర్) సి వరసింహం (ప్రణాళిక శాఖ కార్యదర్శి) జొన్నలగిడ్డ రాధాకృష్ణారెడ్డి (ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యదర్శి) నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి (జిల్లా పరిషత్ చైర్మన్). శ్రీ ఆనం సంజీవరెడ్డి (జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు) నాగ్ల వెంకటేశ్వరరావు ("ఆంధ్రజ్యోతి" ఎడిటర్) డి విశ్వనాథరెడ్డి (వ్యవసాయ శాఖ డైరెక్టర్) యం. వి రాజగోపాల్ (జిల్లా కలెక్టర్) వీరు గాక పలువురు సివిలియన్లు శ్రీ ఏ నాగేశ్వరరావు. శ్రీ జగ్గయ్య శ్రీ రామబాబురెడ్డి శ్రీ సాగయ్య. కృష్ణ మూర్తి. సంధ్య శ్రీ బి ఎన్ రెడ్డి (పల్లెటూరు)గార్లు పాల్గొంటారు.

ప్రతిరోజు ఉపన్యాసములు. నాటికలు. నాటకములు. విద్యార్థి వేషధారణ, బుర్రకథలు అలరిస్తాయి. పోటీలు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ రజతోత్సవ సందర్భంలో కోట సమితివారి సమ్మేళనం (మేళా) జరుగుతుంది.

పశు ప్రదర్శనం జూలై 2 వ తేదీన మాత్రం పశువులు తీసుకొస్తారు. రిజ్వా చేసి నవలెను, ఎల్లరు విచ్చేసి, ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసినదని, హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘ కార్యదర్శి శ్రీ సేదుయవల్లి శాంతాస్థాపరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

హైదరాబాద్‌లో వ్యాపారి అరెస్టు

ధరలపట్టీ ప్రదర్శించని ఫలితం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 25—దుకాణంలో ధరలు నిర్ణయించేపట్టీ ప్రదర్శించని అభియోగం కింద ఇక్కడి సలూబాబాడీలో పట్టాలి రాములు అనే కిరసనాయిలు వ్యాపారి. పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ పీల్ పెద్దార్ తమారి 21 తేదీన అరెస్టు చేశారు. ఎనిమిదవ నగర మేజిస్ట్రీయిట్ ఆ వ్యాపారికి రెండులు పై విడుదల చేశారు.

నెల్లూరులో రక్షణ కార్యక్రమ ప్రదర్శన

జులై ఒకటవ తేదీనుంచి ప్రారంభం

నెల్లూరు, జూన్ 25— ఇక్కడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో జులై ఒకటవ తేదీనుంచి 7వ తేదీవరకు జాతీయ రక్షణ కార్యక్రమాలను వివరించే ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుంది.

కేంద్ర, రేడియో ప్రచార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రదర్శన విభాగంవారు దానికి ఏర్పాటు చేస్తున్నారు

ఈ ప్రదర్శనలో ఫొటోలు, బొమ్మలు పటాలు, జాతీయ రక్షణపై నాయకుల సందేశాలు ప్రదర్శింప బడతాయి.

వివాహ మహోత్సవం

హిందూపురం, జూన్ 25— ఈ నెల 14వ తేదీన హిందూపురం వాస్తవ్యులు కీర్తిశేషులు బి బాలయ్యశెట్టి కృతీయ కుమారుడు చి॥ బి. సి సిద్దయ్యశెట్టికి మైసూరు రాష్ట్రపు తుంకూరు జిల్లా క్యాత్ సంద్ర నివాసి శ్రీ బి ఎం. కరియప్పశెట్టి జ్యేష్ఠపుత్రిక చి॥ సౌ॥ సుశీలమ్మకు వివాహం క్యాత్ సంద్ర గ్రామంలో జరపబడినది.

వివాహమునకు పెజిటబల్ ఎక్సైజ్ సెల్ లారీ యజమాని శ్రీ బి. పెద్దశిద్దయ్యశెట్టి, పురపాలక సంఘ సభ్యుడు, శ్రీ ఎస్ ముత్యప్ప, నారాయణస్వామి, వెంకటస్వామి, బాబూజీ శాంతేశ్ అధ్యక్షుడు, శ్రీ అర్కనారాయణవర్మ, సిద్దయ్య, బి వెంకటేశ్వర్లు ఎన్. ఆర్. నాయుడు, ఇతర గ్రామ పెద్దలు, చిక్కబళాపురం, బెంగళూరు, హిందూపురం లనుంచి కూడా అనేక మంది బంధుమిత్రులు హాజరయ్యారు.



ఇటీవల గూడూరు సంస్కృతి సమ్మేళనం నాటక పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విజయవాడ నటరాజ కళానికేతన్‌వారి "జాగ్రత్త" నాటకంలో నటీనటబృందం

గోవిందరావుపేట మిడిల్ స్కూలు

కొత్త భవనానికి ప్రారంభోత్సవం

గోవిందరావుపేట, జూన్ 25 — వరంగల్ జిల్లా గోవిందరావుపేట మాధ్యమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం జూన్ 18 న తేదీన జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి గిరి రెడ్డిగారిచే జరపబడినది. జిల్లా పరిషత్ సభ్యులు ఇంజనీరు శ్రీ శ్రీరాములు, ముఖ్యులు సమితి అధ్యక్షులు శ్రీ మునిసేవల్లి కృష్ణ (ఏమ్. ఎల్ ఎ) సమితి విద్యాశాఖాధికారి శ్రీ వెంకటస్వామి, సోషల్ ఎడ్యుకేషన్ విస్తరణాధికారి శ్రీ కనకయ్యార్యగార్లు బలవాయి పరిషత్ సభ్యులు వగైరా ప్రదేశముల పాఠశాలల ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులు అనేకులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట విద్యార్థి సంఘకార సంఘాధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ చెరుకూరి వెంకటరత్నంగారు సభ్యులు, భక్తనిర్మాణ ప్రతినిధులు శ్రీ కొల్లి రామకోటయ్యగారు వేదికపై ఆసీనులయ్యారు

సంఘకార సంఘం తరపున శ్రీ యల్లా ప్రగడ కృష్ణమూర్తి జిల్లా పరిషత్ అధ్యక్షులకు సన్మాన పత్రం సమర్పించారు అనంతరం యీ ఉపసీదుగారిని, విద్యామంత్రి శ్రీ కొల్లి రామకోటయ్యగారిని పూలమాలలతో సత్కరించారు. అధ్యక్షులు సన్మాన పత్రానికి జవాబిస్తూ గోవిందరావుపేట పాఠశాలపై తనకు ప్రత్యేక శ్రద్ధాసక్తులు ఉండడానికి కారణం యీ గ్రామ ప్రముఖులు పాఠశాల అభివృద్ధి యందు ప్రత్యేక శ్రద్ధ చూపుటమే అన్నారు. ఈ ప్రాంతంవారికి పిదప ఈ పాఠశాలద్వారా యెంతో సేవచేయుట కూడా జరుగుతుందన్నారు ఈ మాధ్యమిక పాఠశాల ఉన్నత పాఠశాలగా తయారుచేసుకొనుటలో గ్రామస్థులు శ్రద్ధ హెచ్చుగా ఉండాలని తెలిపారు.

తన తరఫున శ్రీ యం. కృష్ణారావుచే ప్రారంభింపబడినది. అతిథి సత్కారం మొదలైన అన్ని ఏర్పాట్లు తక్కువగా జరుపుటలో ప్రధానోపాధ్యాయులు శ్రీ జి కైలాసంగారు యెంతో శ్రద్ధ వహించారు.

సంఘకార సంఘాధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావుగారి ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

శ్రీ కె. బలరామన్

మద్రాస్, జూన్ 25— స్థానిక "హిందూ" పత్రిక డిప్యూటీ ఎడిటర్ శ్రీ కె బలరామన్ పశ్చిమ జర్మనీ పభుత్వ ఆహ్వానం పురస్కరించుకొని ఆ దేశంలో 15 రోజులపాటు పర్యటించడానికి 22 వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్ళారు

జమ్మికుంట బ్లాకు ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిచే

జమ్మికుంట, జూన్ 25—ఈ నెల 17వ తేదీన రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ మాకాల రామచంద్రారెడ్డి, న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి నరసింహారావు జమ్మికుంట బ్లాకు ప్రారంభోత్సవ సందర్భంలో వచ్చినప్పుడు పట్టణ పురపాలక సంఘ వారు ఘనంగా ఆహ్వానించారు శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు శంకుస్థాపన జరిపారు. పురపాలక సంఘాధ్యక్షులు మాట్లాడుతూ, త్వరలోనే మంత్రుల సహాయ సహకారాలతో కార్యాలయ భవనం పూర్తి చేయగలమని ఆశిస్తున్నట్లు చెప్పారు.

మంత్రుల ఆగమన సందర్భంలో పురపాలక సంఘ కార్యాలయ నిర్మాణం. ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లలాహఫీజ్‌ఖాన్ కార్యక్రమాన్ని తక్కువగా, చురుకుగా జరగడంలో శ్రమపడి పనిచేశారు.

మంత్రుల గౌరవార్థం పురపాలక సంఘంచే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడినది. వారి గౌరవార్థం వన్నాసవత్రం సంఘ అధ్యక్షులు సమర్పించారు.

దేశరక్షణ కృషిపై డాక్యుమెంటరీ ఫిలిం

నల్గొండ, జూన్ 25—నల్గొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారు మునుగోడు బ్లాక్‌లోని ఎరికట్ట గ్రామంలో ఆత్మకోత్సవం. దేశ రక్షణ విషయంపై డాక్యుమెంటరీ ఫిలిం ప్రదర్శించారు. ఈ సందర్భంలో పౌర సంబంధాల అధికారి ప్రసంగిస్తూ, మన దేశంలో ఏర్పడిన అత్యయిక పరిస్థితి దృష్ట్యా వ్యవసాయక, పారిశ్రామిక రంగాలలో అత్కోత్పత్తి సాధించాలని పేర్కొన్నారు.

చిట్యాలలో పంచదార కొరత

చిట్యాల గ్రామంలో పంచదార దొరకడం చాలా కష్టంగా వున్నది. కొందరు హోటళ్ళ యజమానులు రోజుకిలో పంచదారకు రెండు రూపాయలు చెల్లించి బ్లాక్ మార్కెట్‌లో కొంటున్నామని అయితే కొన్ని పరిస్థితులలో అవిరంగాకూడా లభ్యం కావడంలేదని అంటున్నారు.

అధిక జనాభాగల ఈ గ్రామానికి రెండు పథకాలు వెలుగు బస్తాం తక్కువ మాత్రమే సరఫరా అవుతున్నది. ఈ కోటా గ్రామానికి ఎంతమాత్రం సరిపోక విని యోగదారులు బ్లాక్ మార్కెట్‌లో పంచదారను కొనవలసివస్తున్నది.

రసాయనిక ఎరువులు

రాష్ట్ర ప్రభుత్వం 1963-64 లో నల్గొండ జిల్లాకు 2740 టన్నుల అమోనియా సల్ఫేట్, వేయి టన్నుల అమోనియం సల్ఫేట్ నైట్రేట్, వేయి టన్నుల కాల్షియం అమోనియం నైట్రేట్, వేయిటన్నుల యూరియాను కేటాయించినట్లుగా తెలుస్తున్నది.

ఆయిల్ ఇంజన్‌లు

తక్కువ ఖరీదుగల రైతులకు ఆయిల్ ఇంజనీలు ఇవ్వడానికి ప్రభుత్వం జిల్లాకు 1963-64 సంవత్సరానికి రూ 88 630 కేటాయించినట్లు తెలుస్తున్నది ఇదులో 68 860 పాస్ బ్రాండ్ నుంచి. రూ 19,680 నాన్ పాస్ బ్రాండ్ నుంచి కేటాయించినట్లుగా పేర్కొనబడుతున్నది.

విజయవాడ జాతీయ లాగుడు బండ్ల సంఘం

విజయవాడ జూన్ 25—పట్టణంలోని లాగుడు బండ్ల డ్రైవర్లు సుమారు 600 మంది ఇటీవల స్థానిక జాతీయ కాంగ్రెసు కార్యాలయంలో వన్దా మోపిట్ల చిట్టి రి అధ్యక్షతన సమావేశమై విజయవాడ జాతీయ లాగుడు బండ్ల డ్రైవర్ల సంఘం అను పేర ఒక సంఘాన్ని స్థాపించి, దానికి జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధ సంఘంగా చేయడానికి నిర్ణయించారు.

ఈ సందర్భంలో శ్రీ రటి సభాధ్యక్షులు శ్రీ బోడిగ వన్న. శ్రీ తిరుపతి పోతేశ్వరరావు గారలు. సంఘాధ్యక్షులను ప్రధానకార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను, వాటి పరిష్కార మార్గాలను వివరించారు. సంఘాన్ని రిజిస్టర్ చేయడానికి కూడా తీర్మానించారు. శ్రీ అప్పన్న వందన సమర్పణ చేశారు.

తర్వాత పూరేగింపు జరిగింది.

ఆకాశవాణి

గురువారం, జూన్ 27

(శక 1885 ఆషాఢ 6)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అంగ్లమున వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 పతురంగం (కదంబ కార్యక్రమం), 7-30 టి. కె రంగాచారి, 8-00 అంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 నాదమధురిపేపై కృష్ణన్: నాదస్వరం, మధ్య 12-30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాద్ నుంచి రిలే), 1 00 కె టి రంగాచారి 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6 00 స్థానిక పత్రికలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-10 గ్రామస్థుల కార్యక్రమం 7 00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే). 8-30 రేడియో న్యూస్ రీల్, 8-30 లలిత సంగీతం. 8-55 నేటి విశేషాలు. 9-00 అంగ్లమున వార్తలు. 9-30 కవిగోష్ఠి. 10-00 సంగీత రూపకముల నుంచి పాటలు. భామకలాపం 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ఇసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (8355 కిలోసై)

ఉ॥6-30 హైదరాబాద్ ఎ పలె, 8-00 హైదరాబాద్ ఎ పలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ పలె. 1.00 కె. నటరాజన్, 1-30 హైదరాబాద్ ఏ పలె 2.00 కె. నటరాజన్ సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుంచి రిలే). 8-30 రేడియో న్యూస్ రీల్, 8 40 విరామ సంగీతం. 8.45 కాస్త తరంగ్: లయ విద్యాసులు. 8-55 నేటి విశేషాలు 9 00 ఆంగ్లమున వార్తలు. 9-30 కవిగోష్ఠి. దేశ అత్యవసర పరిస్థితి (విజయవాడ నుంచి రిలే). 10-00 నిశార్. లయోలిన్: నిలయ విద్వాంసులు 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ఇసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

416 7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం 7-05 వాద్య గోష్ఠి. 8-00 మధుర గీతం. మ॥ 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి, సా॥ 5 3 ఎ. వి సుందరం: నాదస్వరం. 8-10 గీతమంజరి, 8 40 వాద్య సంగీతం 9 00 కె సి. సుబ్రహ్మణ్యం. 9 30 ఆర్. విశ్వనాథ్: వీణ. 10 35 వాతావరణ సూచన జనగణ మన: ఇసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1,420 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ పలె. 7- 0 తెలుగులో వార్తలు, 7 15 సంగీత మంజరి. 8-00 అంగ్లమున వార్తలు మా కార్మికుల కార్యక్రమం, 1-00 కదంబం. 1 30 అంగ్లమున వార్తలు. 1-40 గీతమంజరి, 1-55 తెలుగులో వార్తలు. సా॥ 5-30 పాశ్చాత్య గీతం. 6-00 అంగ్లమున వార్తలు 6-20 వాతావరణ సూచన. స్థానిక పత్రికలనలు రాజీవ్ వారలు (ఆంగ్లం). 6-35 కుంభకోణం పి. కృష్ణస్వామి వయోలిన్. 7-0 తెలుగులో వార్తలు, 7-16 వేణువు: విజయ విద్యాసెడు 7-30 కె సి సుబ్రహ్మణ్యం. 7-45 రాగం, తానం, పల్లవి ఎమ్. డి రామనాథన్ 8-30 శ్రోతల కోసం పాటలు. 8-55 నేటి విశేషాలు. 9 00 అంగ్లమున వార్తలు. 10-30 అంగ్లంలో వార్తలు. 1 [illegible] వసార సమాప్తి.

కదిరి తాలూకాలో రెండు చిరుతల వధ

యువకుని సా

పన్నులభారం పట్టి నిరసనగా ఉద్యమం

ప్రతిపక్షాలు తమనిర్ణయాన్ని పునఃపరిశీలన చేయాలని శ్రీ దేశపాండే అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 25—

చైనా దురాక్రమణ వల్ల యేర్పడిన అత్యయిక పరిస్థితి దృష్ట్యా విధించవలసి వచ్చిన అధిక పన్నులు, నిర్బంధ పొదుపు పథకం అనులకు వ్యతిరేకంగా ఆందోళన నోద్యమం తీసుకురావాలని ప్రతిపక్షాలు గైకొన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని అఖిల భారత హిందూమహాసభ అధ్యక్షులు ప్రొఫెసర్ వి. జి. దేశపాండే విజ్ఞప్తి చేశారు.

ఆయన పన్ను ఇక్కడొక ప్రకటన చేస్తూ, ఇండియాలో మనం కొత్త పన్నులకు, నుంకాల విధింపుకు వ్యతిరేకంగా ప్రత్యక్ష చర్యను ప్రారంభిస్తే అమెరికా, తదితర మిత్ర రాజ్యాలను మనకు సహాయం చేయవలసినదిగా ఎలా అడగగలమని ప్రశ్నించారు.

అధిక ధరలు, నిర్బంధ పొదుపు పథకం అనులు వద్దనడంపై ఆందోళన ప్రారంభించాలని కమ్యూనిస్టు పార్టీ గైకొన్న నిర్ణయాన్ని ఆయన పస్తావించి, కమ్యూనిస్టులను ఆదుపులోకి తీసుకు రావడానికి, ఇండియా కమ్యూనిస్టు పార్టీని నిషేధించడ మొక్క మార్గమని అన్నారు.

రక్షణ సన్నాహాలను మరింతగా పటిష్ఠం చేయాలని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, దేశప్రయోజనాలకు హానికరమైన లక్ష్యం కోసం తమ శక్తిసామర్థ్యాలను వృథా చేయరాదని ఆయన పేర్కొన్నారు.

మంత్రివర్గం సభ్యుల సంఖ్యను తగ్గించాలని, ప్రభుత్వం పొదుపరితనాన్ని అనుసరించాలని, పరిపాలన నిర్వహణ వ్యయాన్ని తగ్గించాలని కోరుతూ పార్లమెంటు, రాష్ట్రీయ సభలముందు "కాంటియుత ప్రదర్శనలు" చేయడం విషయంలో హిందూ మహాసభ తోడ్పడగలదని ఆయన అన్నారు.

పరిపాలన నిర్వహణలో దుబారాను అరికట్టలేదని, ఈ పండితులలో చిన్న కాడు రైతులు పైన, కార్మికులు పైన నిర్బంధ పొదుపు పథకం అనులు జరపడం సమర్థనీయం గాదని ఆయన పేర్కొన్నారు.

సుప్రీం కోర్టుకు కమ్యూనిస్టు డిటెన్యూల అప్పీలుకు అనుమతి

బొంబాయి, జూన్ 25=ఇండియా రక్షణ ఇండియన్ కింద తమను డిటెన్షన్‌లో వుంచడాన్ని సవాలు చేస్తూ పెట్టుకొన్న హెబియస్ కార్పస్ పిటిషన్‌లను త్రోసివేస్తూ హైకోర్టు డివిజన్ బెంచి చెప్పిన తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకొనడానికి శ్రీ పి. కె. దేశాయ్, మరి 16 మంది కమ్యూనిస్టు నాయకులకు అనుమతి మంజూరు చేస్తూ నేడు బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ తంద్రాబుడ్, శ్రీ పాలేకర్‌లు విన్న ఉత్తర్వు చేశారు.

మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ఆహార మంత్రుల వాణిజ్య, రైతు ప్రతినిధుల రెండు రోజుల సమావేశం జూలై 24వ తేదీన భోపాల్‌లో ప్రారంభమైనది.

సికిందరాబాద్‌లో రైల్వే వినియోగదారుల సమావేశం

వివిధ అంశాలపై చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 25— రైల్వే వినియోగదారుల డివిజనల్ సలహామండలి సమావేశం 20వ తేదీన సికిందరాబాద్‌లో సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ జె. మత్తన్ అధ్యక్షతన జరిగింది.

అధ్యక్షులు క్రిందటి సమావేశంలో చర్చించబడిన ఆజండా చరిత్ర, ఆకార్య క్రమాలలో పాదించిన అభివృద్ధి విషయాలు చర్చించారు. స్టేషన్‌లలో ప్రయాణీకుల విశ్రాంతి గదుల వివరణ, స్టేషన్‌ల విద్యుదీకరణ, టెలిఫోన్ సౌకర్యాలు కలుగజేసే విషయం చర్చించబడినది.

వెల్లూరు జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో పది కొత్త హైస్కూల్స్‌ను ప్రారంభించడానికి అనుమతించినట్టు కలెక్టర్ ప్రకటించారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ జూన్ 25—

కిలో 1 కిలోగ్రాం	225.09
10 గ్రాం	2 25

ధాన్యం

కొత్తవి	27 50
కొత్తవి అక్కుక్కు .. 10 కి. జిలుగు	57 5

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో కొత్తవి	185 00
పాతవి	225.00
రాజమండ్రిలో కొత్తవి	165.00
పాతవి	2 0 00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	165.00
పండు	200.00
బాకొలులో కొత్తవి	65.00
పండు	205-00

కొంకొలు మార్కెట్

అముదం	166 37
కీరుశనగ	238 00
ఆవనూనెలు	38 87
[illegible]	104.00

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 25— భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

ఈ సమావేశం రెండు రోజుల పాటు జరుగుతుంది.

దీని తర్వాత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సమావేశం వారం రోజుల పాటు జరుగగలదు.

ఈ రెండు సమావేశాలలోనూ రాజకీయ, ఆర్థిక అంశాలపై, అంతర్జాతీయ పరిస్థితిపైన చర్చలు జరుగగలవని తెలుస్తున్నది.

నేటి సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు డాంగే, భూపేష్ గుప్తా, ఎస్. జి. సర్దేశాయ్, డాక్టర్ జడ్. ఏ. అహమ్మద్, ఎన్. ఎస్. గోవిందన్ నాయర్, పి. సి. జోషి, యోగేంద్రశర్మ ప్రభృతులున్నారు.

కొన్ని రాష్ట్రశాఖలు, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ సంఘం నిర్వహణను గురించి పరిశీలించడం నిర్వాహక సమన్వయంలో ముఖ్యమయినది.

బెంగాల్ శాఖను నిర్వహిస్తున్న శ్రీ గోవిందన్ నాయర్, ఆత్యయిక పరిస్థితి ప్రకటన తర్వాత ఈ శాఖ నిర్వహణపై ఒక నిశితమైన సమీక్ష గలదని తెలుస్తున్నది.

కొంతకాలం నుంచి బెంగాల్ శాఖపూర్తిగా చీలిపోయి, వామపక్షం వారు పార్టీ ఆదేశాలను శిరసావహించడానికి వ్యతిరేకిస్తున్నారు.

కొన్ని శక్తులపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని పార్టీలో ఒక వర్గం సూచిస్తున్నప్పటికి నాయకత్వం దీనికి వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తున్నది. వామపక్షంలో పెక్కుమంది నిర్బంధంలో వున్న ఈ తరుణంలో ఏదయిన గట్టిచర్య తీసుకొంటే పరిణామాలను మరింతగా రేకెత్తి నగలదని భావించబడుతున్నది.

బెంగాల్‌లో శాఖ ఇటీవలివరకు పార్టీలో చైనా అనుకూల పక్షంగా వ్యవహరించింది.

శ్రీ హరికిషన్ సింగ్ సుర్జీత్ శ్రీ సుందరయ్య, శ్రీ జ్యోతిబాసులు రాజీనామాపత్రాన్ని సెక్రటేరియట్‌లో ఏర్పరిచిన భాటిని భర్తీ చేయడం. శ్రీ సత్యపాల్ స్థానాలకు కొత్త ప్రధాన కార్యదర్శిని యెన్నుకొనే సమస్య కొంతకాలంగా వాయిదా వేస్తున్నారు.

ఈ స్థానాలకు తగు వ్యక్తులను ఎన్నికచేసే విషయమై ఏకాభిప్రాయం కుదరనందున కార్యవర్గం ఎన్నుకొనే వారికి సమాధానం యివ్వబోదని భావించబడుతున్నది.

ఏకాభిప్రాయం కుదరనందువల్ల ప్రధాన కార్యదర్శిని ఇంకా ఎన్నుకొనవలసిన స్థితిలోనే వున్నట్టు స్వయంగా ఇటీవల ప్రకటించారు.

పార్టీ సభ్యులు పెక్కుమంది ఇంకా జైళ్ళలో వున్నందువల్ల ఈ స్థానాలను భర్తీ చేయడం ధ్యేయం కాదని నాయకత్వం అభిప్రాయపడుతున్నదని అందువల్ల దీని పై చర్చించడానికి తెలుస్తున్నది.

పశ్చిమ కమ్యూనిస్టు పార్టీ మహాసభలు ఎక్కడ జరపాలన్న విషయంపై కూడా కార్యవర్గం నిర్ణయం తీసుకొంటుంది.

కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత పరమైన పరిణామాలను గురించి కూడా కార్యవర్గం సమీక్షించగలదని తెలుస్తున్నది.

సిద్ధాంత సమస్యలపై చైనా - రష్యాల మధ్య మాస్కోలో జరిగే చర్చలలో పాల్గొనడానికి పార్టీ ప్రతినిధివర్గాన్ని పంపే అవసరం ఏదీ లేదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు విన్న ఇక్కడ తెలియజేశారు.

అయితే శ్రీ సోమనాథ్ లాహిరి, శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ జె. బహదూర్ సింగ్ వంటి కొందరు నాయకులు తమ వ్యక్తిగత హోదాపై మాస్కో వెళ్ళగలరని తెలుస్తున్నది.

శ్రీ సత్యపాల్ కూడా ఆరోగ్యంతో వున్న తన భార్యతో కలసి మాస్కో వెళ్ళవచ్చునని కూడా తెలుస్తున్నది.

స్వర్ణకారుల పునరావాస పథకాలు

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం నిర్ణయం

కలకత్తా, జూన్ 25— పశ్చిమ బెంగాల్‌లో స్వర్ణకారుల పునరావాస పథకాలకు తుదిరూపం యివ్వడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు.

స్వర్ణకారుల పునరావాస సమస్యకు సంబంధించిన అన్ని విషయాలను ఈ ఉపసంఘం పరిశీలించగలదని. పారిశ్రామిక, వాణిజ్యరంగాలలో వీరికి ప్రత్యామ్నాయ ఉద్యోగ పదవి కల్పించేందుకు యత్నించగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

మంత్రివర్గ ఉపసంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

స్వర్ణకారుల పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించేయాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. స్వర్ణకారుల పిల్లలు నిర్ధిష్ట సాంకేతిక వృత్తులలో శిక్షణ యివ్వాలని సంకల్పించినట్టు ఆయన తెలియజేశారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు నెలకు 25 రూపాయలు స్టయిపండ్ యిస్తారు.

లాభసాటి కాని బొగ్గు గనులకు 1962 లో ఇండియన్ కోల్ బోర్డు వారు మొత్తం దాదాపు 60 లక్షల రూపాయలు మేరకు సబ్సిడీలను మంజూరు చేసినట్టు ధన్‌బాద్ వార్త.



ఎవరెస్టును అధిరోహించిన అమెరికన్ బృందం సభ్యులు బ్రాడ్ పీక్ మొన్న 21వ తేదీన ఖట్మాండూనుంచి న్యూఢిల్లీ వచ్చినప్పటి దృశ్యం. వీరు మంచు కొరికివేతవల్ల ఏర్పడిన గాయాల చికిత్సకై ఆయన అమెరికా వెళ్ళిపోతున్నారు.

సహకార వ్యవసాయ సంఘాల పురోభివృద్ధి

రెండు లక్షల ఎకరాలకు స్కీము వర్తింపు

న్యూఢిల్లీ, జూన్ 25—

దేశంలో పైలట్ పథకాలు అమలుజరుగుతున్న ప్రాంతాలలో 955, నాన్-పైలట్ ప్రాంతాలలో 872 సహకార వ్యవసాయ సంఘాలు నెలకొల్పినట్టు కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖకు అందిన తాజా సమాచారం వెల్లడిస్తున్నది.

ఈ సహకార వ్యవసాయ సంఘాల క్రింద రెండు లక్షల ఎకరాలకు పైగా భూమి, 35 వేల మంది సభ్యులు వున్నారు. పైలట్ పథకాలు అమలు జరుగు ప్రాంతాలలో సంయుక్త వ్యవసాయ సంఘాలకు నాన్ పైలట్ ప్రాంతాలలో సమష్టి వ్యవసాయ సంఘాలకు ప్రాధాన్యం యిచ్చారు.

పైలట్ పథకాలు అమలు జరుగు ప్రాంతాలలో సహకారవ్యవసాయ సంఘాలు నెలకొల్పడంలో ఉత్తర ప్రదేశ్, నాన్ పైలట్ ప్రాంతాలలో మహారాష్ట్ర అగ్రస్థానం పొందినవి.

సహకార వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు జరపడంలో గ్రామసేవకులు అధికంగా సహాయపడడం దృష్ట్యా 1963-64లో అమలు జరుపనున్న కొత్త పైలట్ ప్రాంతాలలో అదనంగా గ్రామసేవకులను నియమించాలని సిఫారసు చేశారు.

మద్రాసులో టెలెక్స్ సర్వీసు

రాష్ట్ర పరిశ్రమల మంత్రిచే ప్రారంభోత్సవం

మద్రాసు, జూన్ 25— మద్రాసులో జాతీయ టెలెక్స్ సర్వీసుకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవ సమావేశాన్ని ఇక్కడి ప్రభుత్వ నివాసంలో ఏర్పాటు చేశారు.

ఈ టెలెక్స్ సర్వీసును ప్రవేశపెట్టాలని ఎన్నికచేసిన నాలుగు నగరాలలో మద్రాసు ఒకటి. మిగతావి బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలు.

ప్రారంభోత్సవానికి కేంద్ర రవాణా కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ జగజీవన్ రామ్ పంపిన సందేశాన్ని ఇక్కడ ప్రెస్ ద్వారా స్వీకరించారు.

ఈ సర్వీసును ప్రవేశపెట్టినందుకు తమిళనాడు ప్రభుత్వానికి, కేంద్రమంత్రిని అభినందిస్తూ మంత్రి ఆ ప్రెస్ ద్వారానే తిరిగి సమాధానం పంపారు.

మద్రాసులో టెలెక్స్ సర్వీసు మొత్తం 500 లైన్లతో ఏర్పాటు చేశారు. దీనిని నెలకొల్పడానికి 5 లక్షల 50 వేల ఖర్చు అయినది. దీనికి అవసరమైన యంత్ర పరికరాలను బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోను పరిశ్రమల సంస్థ సరఫరాచేసింది.

ఈ టెలెక్స్ సర్వీసును మొదటిబొంబాయి అహమ్మదాబాద్‌ల మధ్య 1963 లో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ సర్వీసును అప్పుడు విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న యంత్ర సామగ్రితో ఏర్పాటు చేశారు.

భారతీయ రైల్వేలకు కొత్త టెలిప్రింటర్ ఎక్స్ఛేంజీలను అంబాలా అమృతసర్, బెంగుళూరు, కోయంబత్తూరు, కటక్, గౌహతి జమ్‌షెడ్‌పూర్, కాన్పూర్, లక్నో, నాగపూర్ పాట్నా పూనా రాజకోట నిజాం దాబాద్ తిరువనంతపురం నగరాలలో నెలకొల్పుతారు.

టెలెక్స్ సర్వీసుకు సంబంధించిన యంత్ర పరికరాలను, బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోను ఇండస్ట్రీస్‌లో తయారు చేస్తున్నారు. వీటికి సంబంధించిన నమూనాలను ఢిల్లీ, తపాలాశాఖలోని టెలికమ్యూనికేషన్ పరిశోధనా కేంద్రంవారు రూపొందించారు.

టెలెక్స్ సర్వీసులో ఉపయోగించే టెలిప్రింటర్లు మద్రాసులోని హిందుస్థాన్ టెలిప్రింటర్స్ సంస్థలో తయారుచేయబడుతున్నవి.

ప్రధాని నెహ్రూ శుభాకాంక్షలు

దేశంలో ప్రవేశపెట్టిన టెలెక్స్ సర్వీసుకు సంబంధించిన యంత్రపరికరాల సమానాలు, తయారీ, ఏర్పాటును భారత ఇంజనీర్లు స్వయంగా నిర్వహించడం తమకు సంతోషాన్ని కలిగించినదని ప్రధాని నెహ్రూ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు.

ఈ నెల 24 వ తేదీన దేశంలో టెలెక్స్ సర్వీసును ప్రారంభించడానికి తంతి, తపాలా శాఖ వారిని అభినందిస్తూ, ఈ చర్య బొంబాయి, ఢిల్లీ, కలకత్తా మద్రాసు నగరాలను సన్నిహితం చేయడానికి, ప్రజలకంటే పెద్ద వాణిజ్య కేంద్రాలతో ఈ నాలుగు నగరాల మధ్య సంబంధాలను సన్నిహితం చేయడానికి కూడా తోడ్పడగలదని తాను భావిస్తున్నానన్నారు.

టెలెక్స్ సర్వీసు ప్రారంభోత్సవం సందర్భంలో రవాణా, కమ్యూనికేషన్‌ల శాఖ ఉపమంత్రి శ్రీ వి. భగవాయ్, రవాణా కమ్యూనికేషన్‌ల శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎమ్. ఫిలిప్స్ తంతి, తపాలా శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎల్. సి. జైన్ ప్రభృతులు కూడా తమ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు.

దేశాన్ని పటిష్ఠం చేయడానికి తీవ్రకృషి

అవసరమని శ్రీ వాజ్‌పాయి ఉద్ఘాటన

కలకత్తా, జూన్ 25— బయట నుంచి వచ్చే ఏటువంటి ప్రమాదాన్నయినా ఎదుర్కొనడానికై దేశాన్ని పటిష్ఠం చేయడానికి అన్ని విధాలా కృషిచేయాలని పార్లమెంటులో జనసంఘ వర్గం నాయకుడు శ్రీ వాజ్‌పాయి మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

భారతీయ జనసంఘం సంస్థాపకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ దశవార్షిక వర్ధంత్యుత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ప్రసంగిస్తూ, ఇండియా చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికి భూదానయజ్ఞకుడు శ్రీ వినోబాభావే చేసిన సూచనను తాను వ్యతిరేకిస్తానని అన్నారు.

యుద్ధరంగంలో తుపాకులను ఉపయోగించడానికి బదులు ప్రేమపవనాలు వలకడవల్ల ప్రయోజనంలేదని ఆయన తెలిపారు.

ఆగ్నేయాసియాలో చైనా విస్తరణ విధానాన్ని అరికట్టగలిగినది ఇండియా మేనా పాకిస్తాన్ కాదని, అందువల్లనే పశ్చిమ రాష్ట్రాలు వెంటనే మనకు సహాయంగా వచ్చినవని ఆయన అన్నారు.

ఇండియాను శక్తివంతమైన దేశంగా రూపొందించాలని కోరిన డాక్టర్ ముఖర్జీ ఆశయాలను దృష్టిలో వుంచుకొనవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేరళలో కమ్యూనిస్టు పదర్శనలు

తిరువేంద్రం, జూన్ 25 — నేడు ఉదయం తిరువేంద్రంలోని స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ బస్సు స్టాండులు వద్ద కమ్యూనిస్టు వలంటీర్లు సత్యాగ్రహం జరిపారు.

కేరళ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి నమసరించి ఈ సత్యాగ్రహం జరుపుతున్నారు.

జూలై ఒకటవ తేదీనుంచి బస్సు చార్జీల రేట్లను హెచ్చించడానికి తీసికొన్న నిర్ణయాన్ని విరమించడం ఈ సత్యాగ్రహం లక్ష్యం.

కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం ప్రకారం నేడు ప్రయివేట్ గవర్నమెంట్ బస్సు స్టాండులవద్ద ప్రదర్శనలు ప్రారంభమైనాయి.

వింబుల్డన్ టెన్నిస్

మొదటి రౌండ్‌లో ఆర్. కృష్ణన్ విజయం

వరొక రౌండ్‌లో అమెరికన్ ఆటగానిపై ఆస్ట్రేలియా చాంపియన్ ఎమర్సన్ గెలుపు

లండన్, జూన్ 25—

వింబుల్డన్‌లో నిన్న ప్రారంభమైన 77వ ఇంగ్లండ్ లాన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు మొదటి రౌండులో ఆర్. కృష్ణన్, న్యూజిలెండ్‌కు చెందిన క్రూకెన్‌డన్‌ను సులభతరంగా ఓడించారు.

భారత చాంపియన్ ఆర్. కృష్ణన్, క్రూకెన్‌డన్ 6 వికెట్లను, షాక్లిటన్ 4 వికెట్లను న్యూజిలెండ్ ఆటగాడ్ని 6-1, 6-1, 6-4 ఢిల్లను నష్టపరిచారు.

ఈ పోటీ మొత్తం 90 నిముషాలు జరిగింది. రెండుసార్లు మాత్రం వర్షం కారణం (బ్యాటింగ్) కొద్దిసేపు ఆగింది. ఎక్స్ట్రాలు 8, మొత్తం మూడు వికెట్ల నష్టానికి 116 పరుగులు. వికెట్ల పతనం: 1-15.

గెలుచుకొనడం ద్వారా తన ప్రతిభను ప్రదర్శించారు. 2-27 3 31.

వచ్చిన జర్మన్ చాంపియన్ విల్హెమ్ బుంగర్ బ్రిటన్‌కు చెందిన మిక్కీ సాంగ్‌స్టర్‌ను ఓడించారు. 62 నిముషాలలో ఈ పోటీ ముగిసింది. ఇందులో జర్మన్ చాంపియన్, బ్రిటిష్ ఆటగాడ్ని 6-3, 7-5, 6-3 తేడాతో ఓడించారు.

సాంగ్‌స్టర్ ఓటిపోవడంవల్ల ఆస్ట్రేలియాకు చెందిన రాడ్ ఎమర్సన్ సెమిఫైనల్స్‌కు వెళ్ళడానికి మార్గం సుగమం అయినది.

మొదటి రౌండ్‌లో వేగంగా తన ప్రత్యర్థిని ఓడించిన వారిలో ఆస్ట్రేలియాకు చెందిన మార్టిన్ మలిగన్ ఒకరు. ఆయన టునీషియాకు చెందిన ముస్తాఫా బెన్‌కొద్జాను 6-1, 6-2, 6-2 తేడాతో 47 నిముషాలలో ఓడించారు.

విన్న జరిగిన పోటీల పరిణామాలు: ఎమర్సన్ (ఆస్ట్రేలియా), లినాయిర్ (అమెరికా)ను 6-40 6-4, 6-3; ఎం ఎస్. ముల్లిగాన్ (ఆస్ట్రేలియా) బెన్‌కొద్జా (టునీషియా)ను 6-1, 6 2, 6 2; ఉల్రిచ్ (డెన్మార్క్) బాడ్ (అమెరికా)ను 6-4, 6-0, 6-4; వి జె. లాన్ (ఆస్ట్రేలియా) జె సి. ఫ్రాజర్ (ఆస్ట్రేలియా)ను 6-2, 6-4, 6-4; బుంగర్ట్ (జర్మనీ) సాంగ్‌స్టర్ (బ్రిటన్)ను 6-3, 7-5, 6-3; ఆర్. కృష్ణన్ (ఇండియా) క్రూకెన్‌డన్ (న్యూజిలెండ్)ను 6-1, 6-1, 6-4 తేడాతో ఓడించారు.

అంతర్జాతీయ బాడ్మింటన్ సమాఖ్య

జులై 2వ తేదీన లండన్‌లో సమావేశం

న్యూఢిల్లీ జూన్ 25— అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యత్వం తీసుకొనే విషయమై అంతర్జాతీయ బాడ్మింటన్ సమాఖ్య వారు పరిశీలిస్తున్నారు.

ఈ ప్రతిపాదనను గురించి జూలై 2వ తేదీన లండన్‌లో జరగనున్న అంతర్జాతీయ బాడ్మింటన్ సమాఖ్య కౌన్సిల్ సమావేశంలో చర్చింగలరని భారత బాడ్మింటన్ సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. చంద్ర విన్న ఇక్కడ చెప్పారు.

లండన్ సమావేశానికి హాజరు కావడానికి అధ్యక్షుడు డాక్టర్ దేవరాజ్ సర్ గత అసోసియేషన్ వారు అధికార మిచ్చారు.

క్రికెట్:

229 పరుగులకు వెస్టుఇండీస్ ఆలౌట్

రెండవ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌చే 3 వికెట్లకు 116 పరుగులు

లండన్, జూన్ 25— వెస్టు ఇండీస్, ఇంగ్లండ్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ టెస్టు పోటీలో విన్న నాలుగవరోజు ఆట ముగిసేనరికి ఇంగ్లండ్ జట్టు 3 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది.

అంతకుముందు వెస్టు ఇండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 229 పరుగులు చేసి అంతా ఔటయ్యారు.

శనివారంనాడు ఆట ముగిసేనరికి వెస్టు ఇండీస్ జట్టు 5 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. అయితే విన్న ఆట ప్రారంభించి 15 పరుగులకే అంతా ఔటయ్యారు.

ఇంగ్లండ్ ఈ టెస్టులో నెగ్గాలంటే ఇంకా 118 పరుగులు చేయవలసి వుంది. ఆ జట్టుకు ఇంకా ఏడు వికెట్లు చేతిలో వున్నాయి

వోరెల్ బ్యాటింగ్ ప్రారంభించిన వెంటనే మొదట ఓవర్‌లో మూడవ బాల్ విసిరి నప్పుడు అవుటయ్యాడు. అరవ వికెట్‌లో వెస్టు ఇండీస్ కెప్టెన్ బుకర్‌తో కలసి 101 నిముషాలలో 110 పరుగులు చేశారు

విన్న ఉదయం ట్రూమన్ మూడు ఓవర్లు బాల్ చేసి నాలుగు పరుగులకు మూడు వికెట్లు నష్టపరిచారు. ట్రూమన్ తాను పాల్గొన్న మొత్తం టెస్టు పోటీలో ఇప్పటికి 269 వికెట్లు నష్టపరిచారు.

షాక్లెటన్ మూడు ఓవర్లు బాల్ చేసి ఆరు పరుగులకు రెండు వికెట్లు నష్ట పరిచారు.

క్రౌడీకి గాయాలు

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో ట్రూమన్, షాక్లెటన్‌లు బ్యాటింగ్ ప్రారంభించారు. భోజన విరామ సమయం తర్వాత బ్యాటింగ్‌కు, క్రౌడీకు స్థానాలు మార్చారు. అయితే ఇంగ్లండ్ 72 పరుగులు చేసినప్పుడు గాయపడడం మూలంగా క్రౌడీ ఆట నుంచి విరమించుకొన్నారు.

గిబ్స్ బౌలింగ్‌లో బ్యాటింగ్‌కు రెండు "సిక్సర్" ఒక బౌండరీ సాధించాడు వెంటనే తగ్గిన కారణంగా ఆటను ఓటివేశాడు.

స్కోరు వివరాలు:

వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్స్ 301 ఇంగ్లండ్ (రెండవ ఇన్నింగ్స్) 297. వెస్టు ఇండీస్ (యు.టి ఇన్నింగ్స్): హాల్ 7, మిక్‌మాగ్ 8, కన్‌హై 21 బుకర్ 133 జి సాబిల్స్ 8, సోబర్స్ 5, వోరెల్ 33 ముర్రే 2, హాల్ 2, గ్రిఫిత్ 1, గిబ్స్ 1 (నాటౌట్) ఎక్స్ట్రాలు 8 మొత్తం 229.

రాష్ట్ర చదరంగం సంఘం సమావేశం

కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ ప్రకటన

విజయవాడ జూన్ 25 ఆంధ్రరాష్ట్ర చదరంగం సంఘం కార్యదర్శి కీ. సూర్యనారాయణరావు ఈ రోజు ప్రకటన చేస్తున్నారు:

"24 వ తేదీన కొన్ని చదరంగాలలో సమయంతబట్టి ఆంధ్రరాష్ట్ర చదరంగం సంఘం సర్వసభ్య సమావేశం జరగలేదు. ఆ సమావేశం జరిపిన వారు ఈ సంఘం సభ్యులు కారు. 28 వ తేదీన సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేస్తున్నట్టు నేను ఎవరికి తెలియజేయలేదు. ఆ సమావేశాన్ని నేను ఏర్పాటు చేయలేదు. 24 వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశం చెల్లనేరదు. ఆడిట్ రిపోర్టు ఆంధ్ర తర్వాత ఆంధ్రరాష్ట్ర చదరంగం సంఘం సర్వసభ్య సమావేశం జులైలో జరుగుతుంది జులైలో రాష్ట్ర ఎక్సైజుమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ఈ ఏడాదికి కూడా ఈ సంఘానికి అధ్యక్షులుగా వుండడానికి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అంగీకరించారు.

స్వర్గీయ రహీం కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆంధ్రప్రదేశ్ క్రీడా సమితి నిర్ణయం

హైదరాబాద్, జూన్ 25— ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి వారు విన్న ఇక్కడ సమావేశమై ఒలింపిక్, ఫుట్‌బాల్ కీర్తికుడు శ్రీ ఎస్. ఎ. రహీం మృతికి సంతాపం తెలియజేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ సమావేశానికి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

స్వర్గీయ శ్రీ రహీం కుటుంబానికి రెండు వేల రూపాయల సహాయం చేయాలని కూడా క్రీడామండలి నిర్ణయించింది. ఆయన పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఉత్పత్తిదారులు: సుహృద్ గైగి లిమిటెడ్ కలకత్తా, బరోడా
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్సు 965, బొంబాయి-1 బి.ఆర్.

చిత్ర పరిచయం: వెల 25 న. పై. పోస్టేజి అదనం.
ప్రతులకు: సుధ బుక్సు, విజయవాడ 2.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada 2, Editor: Narla Venkateswara Rao.